జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో

పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500

కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600

Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 75 విశాఖపట్నం సోమవారం 06 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00



## 243 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం !


ప్రపంచ క్రికెట్ కప్ లో దక్షిణాఫ్రికా జట్టుపై భారత్ భారీ విజయం సాధించింది. భారత్ 327 పరుగుల లక్ష్యాన్ని పెట్టగా దక్షిణాఫ్రికా జట్టు 83 పరుగులకే ఆలౌట్ అయింది. దాంతో భారత్ 243 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్ లో జరిగిన 37 వ మ్యాచ్లో భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ను ఎంచుకుంది. భారత్, దక్షిణాఫ్రికా జట్లు ఇప్పటికే సెమీఫైనల్స్ లో బెర్త్ ను పొందాయి. రవీంద్ర జడేజా 5 వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికా జట్టును శాసించాడు. షమీ, కుల్దీప్ యాదవ్ చెరో రెండు వికెట్లు తీయగా, సిరాజ్ ఒక వికెట్ తీశాడు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా విరాట్ కోహ్లీ నిలిచాడు.

### 71 లక్షల అకౌంట్స్‌ని బ్యాన్ చేసిన వాట్సాప్

మెటా సంస్థకు చెందిన ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ భారతదేశంలో 71 లక్షలకు పైగా అకౌంట్స్‌ని బ్యాన్ చేసింది. ఏ దేశంలోనైనా ఒకేసారి ఇన్ని అకౌంట్లను వాట్సాప్ బ్యాన్ చేయడం ఇదే తొలిసారి. దేశంలో వాట్సాప్‌కు 50 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. కంప్లయన్స్ రిపోర్ట్ నివేదిక ఆధారంగా ఈ నిషేధం విధించినట్టు వాట్సాప్ తెలిపింది.కంపెనీ నిబంధనలకు విరుద్ధమైన కొన్ని కార్యకలాపాలు ఈ ఖాతాల్లో కనిపించాయపి వెల్లడించింది. ఇంతకు ముందు కూడా భారతదేశంతో సహా ఇతర దేశాలలో ఇటువంటి ఖాతాలను నిషేధించింది వాట్సాప్. సెప్టెంబరులో వాట్సాప్ భారతదేశంలో రికార్డు స్థాయిలో 10,442 ఫిర్యాదులను అందుకుంది. వీటిలో 85 మందిపై చర్య తీసుకున్నారు.

# ఏపీలో మళ్లీ జిల్లాల పునర్విభజన

ఏలూరు, నవంబర్ 5 :ఏపీలో మరోసారి జిల్లాల పునర్విభజన పై ప్రభుత్వం మళ్ళీ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం ఏలూరు జిల్లాలో పోలవరం కొనసాగుతోంది. పోలవరం నిర్వాసితులకు ప్రత్యేక జిల్లా ఉండాలనే ఉద్దేశ్యంతో కొత్త జిల్లా ఏర్పాటు దిశగా నిర్ణయం తీసు కున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు జరిగే మంత్రివర్గ సమావే శంలో జిల్లాల పునర్విభజన పైన నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది. జిల్లాల పునర్విభజన :జిల్లాల పునర్ విభజన అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో జిల్లాల సంఖ్య తగ్గనుండగా, మరికొన్ని చోట్ల పెరిగే అవకాశం ఉ




ందని తెలిసింది. జిల్లాల సంఖ్యలో మార్పు లేకపోయినా.. మార్పులు దిశగా మాత్రం నిర్ణయం తీసుకొనే ఛాన్స్ ఉందని సమాచారం. జిల్లాల ఏర్పాటు తరువాత వచ్చిన అభ్యర్థలు..డిమాండ్ల పైన అధ్యయనం జరిగింది. ఇందులో భాగంగా కొన్ని మార్పులు తెర మీదకు వచ్చినట్లు తెలుస్తోంది. అన్నమయ్య జిల్లా ఏర్పాటును రద్దు చేసి పాత కడప జిల్లాను పునరుద్ధరించాలని అధికార పార్టీ నేతలు కోరుతున్నారు. కడప జిల్లాను అలానే ఉంచి, మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి నియోజక వర్గాలను చిత్తూరు జిల్లాలో కలపాలని భావిస్తున్నట్లు తెలిసింది. కోడూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలిపే అవకాశం ఉందని చెబుతున్నారు. దీని పైన కేబినెట్ లో తుది నిర్ణయం తీసుకోనున్నారు.అనంతపురం జిల్లాను తిరిగి పూర్వస్థాయికి తీసుకు రావా లనే చర్చ వినిపి స్తోంది. గిరిజన ప్రాంతాలతో ఏర్పాటైన పార్వతిపురం మన్యం జిల్లా ఏర్పాటు నుండి కూడా ప్రభుత్వం వెనక్కి తగ్గనున్నట్లు సమాచారం. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని గిరిజన ప్రాంతాలతో ఈ జిల్లాను ఏర్పాటు చేసారు. అయితే, చిన్న జిల్లా కావడం, పాలనావరంగా అసౌకర్యంగా ఉండటం వంటి కారణాలతో పార్వతిపురం మన్యం జిల్లాను రద్దు చేసి..ఆ స్థానంలో పోలవరం కేంద్రంగా కొత్తగా మరో గిరిజన జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదనకు గ్రీన్‌సిగల్ ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటి వరకు పోలవరం ప్రాంతం ఏలూరు జిల్లా పరిధిలో ఉండగా, మరో గిరిజన ప్రాంతమైన రంపచోడవరం నియోజకవర్గం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉంది. మంత్రివర్గంలో నిర్ణయం:ఆయా ప్రాంత గిరిజనులు ప్రస్తుతం జిల్లా కేంద్రమైన పాడేరుకు కార్యాలయ పనుల కోసం రావాలంటే కనీసం 200 కిలో మీటర్లకు పైగా ప్రయాణించాల్సి రావడం కష్టమవుతోంది. దీనిపై పలు విజ్ఞప్తులు అందడంతో నూతన జిల్లా ఏర్పాటు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీనితో పాటు పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులవుతున్న వారికి పునరావాస పనులకు పరిపాలన సౌలభ్యం సులభమవుతుందని భావిస్తున్నట్లు తెలిసింది. మన్యం జిల్లాను రద్దు చేసినా పోలవరం జిల్లా ఏర్పాటు ద్వారా గిరిజన జిల్లాల సంఖ్యలో మాత్రం ఎటువంటి మార్పు ఉండదు. అయితే, ఈ మొత్తం ప్రతిపాదనల పైన మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.



## మోడీ ప్రభుత్వ అవినీతి వ్యతిరేక పోరాటం ఓ 'జిమ్మిక్కు' : కేజ్రీవాల్

చండీఘర్ : అవినీతికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వ పోరాటం ఓ 'జిమ్మిక్కు' అని ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. బిజెపి తప్పులు చేశారన్న వారికి ఆ పార్టీలో చేరగానే మంత్రి పదవులు దక్కుతాయని ఎద్దేవా చేశారు. ఆదివారం హర్యానాలోని రోహ్ తక్ లో ఆప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారీ అవినీతి, నేరాలకు పాల్పడిన వ్యక్తి బిజెపిలో చేరగానే.. ఈడి, సిబిఐ, ఐటి వంటి దర్యాప్తు సంస్థలు అతనిని తాకేందుకు కూడా సాహసించవని అన్నారు.'' అవినీతి పరులంటే ఎవరు. అవినీతి పరులంటే ఈడి విచారణతో జైలు పాలైన వారు కాదు. ఈడి భయంతో బిజెపిలో చేరిన వారు అవినీతి పరులు. ఈడి దాడులతో జైలు పాలైనా బిజెపిలో చేరని వారు నిజాయితీపరులు. నిజాయితీపరులు ఎప్పటికైనా జైలు నుండి బయటికి వస్తారు '' అని అన్నారు. నిజాయితీలేనివారు జైలుకెళ్తే.. జీవితాంతం జైలులోనే ఉండాల్సివస్తుందని వారికి తెలుసు, అందుకే వారు బిజెపిలో చేరతారని అన్నారు. అవినీతిపరులు, నిజాయితీపరుల మధ్య తేడాను ప్రజలు స్పష్టంగా తెలుసుకోవాలని అన్నారు.ఇటీవల ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్‌కు ఈడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే.

# చంద్రబాబు హయాంలోనే డిస్టలరీలకు అనుమతులు

## పురందేశ్వరికి మంత్రి పెద్దిరెడ్డి క్లాస్



ఎన్టీఆర్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ, శాస్త్ర-సాంకేతిక, భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. విజయవాడలోని కనకదుర్గానగర్ లో ఆదివారం మూడు ఇండోర్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం పాలసీపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి వాఖ్యలను ఖండించారు. ఈ రాష్ట్రంలో అన్ని మద్యం తయారీ డిస్టలరీలకు చంద్రబాబు హయాంలోనే అనుమతులు ఇచ్చారని తెలిపారు. సీఎం వైయస్ జగన్ హయాంలో ఒక్క డిస్టలరీకి కూడా అనుమతులు ఇవ్వలేని స్పష్టం చేశారు. అది కూడా తెలియకుండానే పురందరేశ్వరి మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. ఇదే విషయంలో వైయస్ఆర్ సిపి ఎంపి విజయసాయిరెడ్డిని టార్గెట్ చేస్తూ ఆమె మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పురందరేశ్వరి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా కాకుండా తెలుగుదేశం పార్టీ కోసం మాట్లాడుతున్నారు. ఆమె తెలుగుదేశం పార్టీ తరుపున వకాల్తా పుచ్చుకున్నారు. ఆమె వైఖరిని బిజెపి నేతలే తప్పువడుతున్నారు. చిత్తూరుజిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ సుబ్బారెడ్డి తాజాగా పురందరేశ్వరి వైఖరిపై చేసిన విమర్శలు అందరూ చూశారు. పురందరేశ్వరీ బిజెపి నేతగా కాకుండా చంద్రబాబు వదినగా పనిచేసినా మాకు ఎటువంటి ఇబ్బంది లేదు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉంటూనే తెలుగుదేశం కోసం పనిచేయడాన్ని అందరూ గర్హిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తలశిల రఘురాం, తూర్పు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇన్ చార్జి దేవినేని అవినాశ్, కాపు కార్పోరేషన్ చైర్మన్ అడపా శేషు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్, పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# టీడీపి పాలన అంతా దేవాలయాలు కూల్చడం, దోచుకోవడమే: మంత్రులు పెద్దిరెడ్డి , జోగి



ఎన్టీఆర్ జిల్లా : గత 14 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ హయాంలో విజయవాడ కు ఏం చేశారో చెప్పే ధైర్యం, దమ్ము తెదేపా నేతలకు ఉందా అని మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జోగి రమేష్ లు ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో గుడులు కూల్చడం, దొరికిందంతా దోచుకోవడమే జరిగిందన్నారు. సంక్షేమం అంటే ఇలా ఉంటుందని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99.5% నెరవేర్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. టిడిపి, జనసేన కలిసిన ప్రజలంతా వైసిపి వైపే ఉన్నారని చెప్పారు. విజయవాడలోని భవానిపురం లోనీ స్వాతి రోడ్డు లో 15 అడుగుల వైఎస్ కాంస్య విగ్రహాన్ని మంత్రులు ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ వైయస్ విగ్రహాలను తొలగించాడు కాబట్టే చంద్రబాబును ప్రజలు చిత్తుగా ఓడించారు. వచ్చే ఎన్నికల్లో ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్న ఓడిపోయేలా ప్రజలు ఓటు వేయాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 99.5% హామీలు నెరవేర్చిన ఘనత దేశంలో ఒక్క సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు నా ఊరు అని చెప్పుకునే వాళ్లంతా విజయవాడకు ఏం చేశారు చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు జన్మభూమి కమిటీల పెట్టి కావాల్సిన వారికే అన్ని దోచి పెట్టేలా చేశారన్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చారన్నారు మీ పట్టణం అనే చెప్పుకునే విజయవాడలో 14 ఏళ్లుగా ఏం చేశారు నిరూపించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.

(మిగతా 2లో..)

# తగ్గిన దిగుబడి.. పెరిగిన ఉల్లి ధర..



కర్నూలు :జిల్లాలో ఉల్లి ధరలు భగభగ మండుతూనే ఉన్నాయి. వినియోగదారులు కొనలేని పరిస్థితి నెలకొంది. రైతులకు కాస్త ఊరట లభిస్తున్నప్పటికీ దిగుబడి విషయంలో ఘోరమైన దెబ్బ తగిలింది. తీవ్ర వర్షాభావం కారణంగా వర్షాలు లేక పూర్తిగా దిగుబడి తగ్గిపోయిన పరిస్థితి ఉంది. ఉల్లి దిగుబడి తగ్గడంతో ధరలు పెరిగాయని చెప్తున్నారు.తెలుగు రాష్ట్రాలలోనే ఉల్లి పంటను అత్యధికంగా పండించేది ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులే. కర్నూలు జిల్లాలోని కర్నూలు రూరల్ కోడుమూరు గూడూరు బెలగల్ ఎమ్మిగనూరు గోనెగండ్ల డోన్ ప్యాపిలి తదితర ప్రాంతాలలో ఉల్లి పంటను అత్యధికంగా పండిస్తారు. ఈసారి వర్షాలు లేకపోవడంతో దిగుబడి గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ రోజుకు 5000 క్వింటాలకు పైగా ఉల్లి కర్నూలు మార్కెట్ కు తరలి వస్తుంది. నాణ్యమైన ఉల్లి ధర క్వింటాల్ 5 వేల రూపాయల వరకు పలుకుతుంది. గతంలో ఇంత ధరలు ఎప్పుడూ లేవని చెప్తున్నారు. ఉల్లి అత్యధికంగా మార్కెట్ కు వస్తుండడంతో ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇతర జిల్లాలలోని రైతు బజార్లలో సబ్సిడీపై విక్రయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే కర్నూలు మార్కెట్ లోని ఉల్లిని అధికారులు కొనుగోలు చేసి ఒంగోలు నెల్లూరు లాంటి జిల్లాలకు ఎగుమతి చేసి సరఫరా చేస్తున్నారు. సప్లై తగ్గిపోవడం కారణంగానే ఉల్లి ధరలు పెరగడానికి కారణం అని వ్యాపారులు అంటున్నారు. గుజరాత్ మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో కొంతమేర వర్షాలు కురవడంతో అక్కడ దిగుబడి పెరిగినట్లు చెప్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇతర ప్రాంతాలలోని ఇతర దేశాలలోని ఉల్లిని దిగుమతి చేసి ధరలను అదుపులో ఉంచాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కర్నూలులో కొనుగోలు చేసి ఇతర జిల్లాలో సబ్సిడీపై పంపిణీ చేసేయాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం దిగుమతి చేసిన ఉల్లి జిల్లాలకు తరలివస్తే ధరలు అదుపులోకి రావచ్చని భావిస్తున్నారు.

# వంజంగి కొండ మంచుకొండను తలపిస్తోంది

## మేఘాలు భూమ్మీదకొచ్చాయా..? పాడేరులో అబ్బురపరిచే ప్రకృతి అందాలు



పాడేరు :ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు క్రమేపీ తగ్గుముఖం పడుతున్నాయి. పాడేరులో 17 డిగ్రీల కన్నా తక్కువే నమోదవుతున్నాయి. మంచు విపరీతంగా కురుస్తోంది. పచ్చని కొండల మధ్య తేలియాడే పాల సముద్రం లాంటి మేఘాల సమూహాన్ని వీక్షించి పర్యాటకులు ఫిదా అవుతున్నారు. అల్లూరి జిల్లా పాడేరులో దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలోని పలు ప్రాంతాలను తెల్లని మంచు కమ్మేసింది. ఇక్కడ మేఘాలకొండగా పేరుగాంచిన వంజంగి కొండ మంచుకొండను తలపిస్తోంది. కొండల నడుమ పొగమంచు పాలసముద్రాన్ని తలపిస్తోంది. మన్యం అందాలను చూసేందుకు భారీ సంఖ్యలో ఔత్సాహికులు తరలి వస్తున్నారు. పాడేరు ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు క్రమేపీ తగ్గుముఖం పడుతున్నాయి. పాడేరులో 17 డిగ్రీల కన్నా తక్కువే నమోదవుతున్నాయి. మంచు విపరీతంగా కురుస్తోంది. పచ్చని కొండల మధ్య తేలియాడే పాల సముద్రం లాంటి మేఘాల సమూహాన్ని వీక్షించి పర్యాటకులు ఫిదా అవుతున్నారు. ఓ పక్కన పచ్చని చెట్లు. అంబరాన్ని తాకుతున్నట్లుండే గిరి శిఖరాలు.. ఆ కొండలు మధ్య మధ్యలో తేలియాడుతున్న మేఘాలు.. భానుడి లేలేత కిరణాలు.. చల్ల గాలి ఆహ్లాదం కలిగించే వాతావరణం అద్భుతంగా ఉందని.. పర్యాటకులు చెబుతున్నారు.

## నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉందన్న ఆరోపణలకు ఆధారాలేవి ?



ఒట్టావా : ఖలిస్థాన్ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసు దర్యాప్తును ఉద్దేశపూర్వకంగానే ఓ కెనడా సీనియర్ అధికారి తన బహిరంగ ప్రకటనల ద్వారా తారుమారు చేశారని అక్కడి భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ది గ్లోబ్ అండ్ మెయిల్ అనే పత్రికతో మాట్లాడుతూ నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉందన్న కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో ఆరోపణలను బలపర్చే ఆధారాలుంటే సమర్పించాలని డిమాండ్ చేశారు. జూన్‌లో నిజ్జర్ హత్య తరువాత కెనడా పోలీసులు చేపట్టిన దర్యాప్తును ప్రభావితం చేసేలా ఆ దేశ అత్యున్నత స్థాయిలో అధికారులు బహిరంగ ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. ఈ కేసు దర్యాప్తులో వారికి భారత్ సహకరించడానికి అవసరమైన ఆధారాలు మాత్రం ఇప్పటివరకు సమర్పించలేదన్నారు. ఆధారాలు ఎక్కడున్నాయి ? దర్యాప్తులో ఏమి తేలింది ? నేను ఒక అడుగు ముందుకేసి చెబుతున్నాను. కేసు దర్యాప్తు మొత్తాన్ని తారుమారు చేశారు. ఈ హత్యలో భారత్ కానీ, భారత్ ఏజెంట్లు కానీ ఉన్నట్టు చెప్పాలని కెనడా లోని అత్యున్నత స్థాయి అధికారుల నుంచి సూచనలు జారీ అయ్యాయని వర్మ ఆరోపించారు. గత ఐదారు సంవత్సరాల్లో దోషులను అప్పగించాలని కెనడాకు భారత్ 26 అభ్యర్థనలు చేసిందని, అయినా కెనడా ఎలాంటి చర్య తీసుకోలేదని విమర్శించారు. తనకు ఇతర భారత దౌత్య సిబ్బందికి కెనడాలో భద్రతా పరమైన బెదిరింపులు ఎదురవుతున్నాయన్నారు.

## భారత్‌లో హైపర్‌లూప్ రైళ్లు ఇప్పట్లో లేనట్టే : నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్




న్యూఢిల్లీ : అత్యంత వేగంతో ప్రయాణించే హైపర్‌లూప్ రైళ్లు సమీప భవిష్యత్‌లో భారత్ లోకి వచ్చే అవకాశం లేదని నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె సారస్వత్ ఆదివారం వెల్లడించారు. దేశంలో ప్రస్తుతం ఈ అత్యాధునిక సాంకేతికత చాలా ప్రాథమిక దశలో ఉందన్నారు. భారత్‌లో ఈ రైళ్లను ప్రవేశ పెట్టేందుకు కొన్ని విదేశీ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ వారి ప్రతిపాదనలు అంత సాధ్యం కావని స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతానికి ఈ హైపర్ లూప్ రైళ్లకు అంత ప్రాధాన్యం ఇవ్వడం లేదని, కేవలం అధ్యయన అంశంగా మాత్రమే పరిగణిస్తున్నామని స్పష్టం చేశారు. తొలిసారి అమెరికా లోని లాస్‌వేగాస్‌లో 2020 నవంబర్ 9న వర్జిన్ హైపర్‌లూప్ అనే సంస్థ ఈ సాంకేతికతను పరీక్షించింది. ఓ భారతీయుడు సహా కొంతమంది ప్రయాణికులు 'పాడ్' గా వ్యవహరించే రైలులో 500 మీటర్ల ట్రాక్‌లో గంటకు 161 కిమీ వేగంతో ప్రయాణించారు. హైపర్‌లూప్ సాంకేతికతను బిలియనీర్, టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ ప్రతిపాదించారు. ఒక గొట్టం లాంటి సొరంగ మార్గంలో శూన్య ప్రదేశాన్ని( గాలి సహా ఇతర ఎలాంటి పదార్థం లేని స్థలం) అభివృద్ధి చేసి వాటిలో రైళ్లను నడిపే సాంకేతికతనే హైపర్‌లూప్‌గా వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా సౌకర్యం కోసం ముంబైపుణె హైపర్‌లూప్ ప్రాజెక్టును ప్రతిపాదించిందని చెప్పారు. లిథియమ్ దిగుమతుల కోసం చైనాపై ఆధారపడడంపై ప్రశ్నించగా, ప్రస్తుతం భారత్‌లో లిథియమ్ ఐయాన్ బ్యాటరీ ఉత్పత్తి చాలా తక్కువగా ఉంటోందని, అందువల్లనే చైనా తదితర దేశాలపై ఆధారపడవలసి వస్తోందని వివరించారు. అయితే మిగతా దేశాల కన్నా చైనా బ్యాటరీలు చాలా తక్కువకే లభిస్తాయని చెప్పారు. లిథియం బ్యాటరీ ఉత్పత్తి పరిశ్రమలకి భారత్ రాయితీలు ఇస్తున్న విషయం ప్రస్తావించగా, వచ్చే ఏడాది రెండు పరిశ్రమలు భారీ ఎత్తున లిథియం బ్యాటరీని ఉత్పత్తి ప్రారంభించే అవకాశం ఉందన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన మాటూర్ హైస్కూల్



మధిర రూరల్ నవంబర్ 5: మండలం పరిధిలో మాటూరు గ్రామంలో హై స్కూల్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికక్రీడలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్న పి ఇ టి రమాదేవిని అభినందనలు తెలిపిన గ్రామస్తులులిఈరోజు కల్లూరు లో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో సెలక్షన్స్ నందు మాటూరు హైస్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న లిచిలువేరు జయశ్రీలి చక్కగా రాణించి ఈనెల 15 16 17 తేదీలలో మెదక్ లో జరిగే రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లిచెరుపల్లి శ్రీహరిలి తెలిపారు ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల్లో చక్కగా తీర్చిదిద్దునటువంటి లిపి ఇ టి రమాదేవిలి పాఠశాల సిబ్బంది గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన జయశ్రీ రాష్ట్రస్థాయిలో కూడా చక్కగా రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని గ్రామస్తులు కోరారు.

## ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం



నూజివీడు, నవంబర్ 05, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అలీ అబ్బాస్, వెంకట్ లు మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యత సాధించాలన్నారు. స్థలాలు ఇస్తామని చెప్పినందుకు సీఎం జగన్ కు కృతజ్ఞతలు చెప్పారు. అక్రిడేషన్ ప్రామాణికత కాకుండానే ప్రతి విలేఖరికి స్థలం అందించి, ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. భీమా, వైద్యం, ఉచిత విద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివారిస్తూ, అక్రమ కేసులను ఎదుర్కొంటున్న జర్నలిస్టులను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వాన్ని పై ఉందని తెలిపారు. జర్నలిస్టులు ఐక్య పోరాటాలతో ఎన్నో విజయాలు సాధించినట్లు సోదాహరణంగా వివరించారు. మరిన్ని విజయాలు సాధించే దిశగా జర్నలిస్టులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ మూడవ తేదీన జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో నిర్వహింప తలపెట్టిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా మహాసభలను జయప్రదం చేసే దిశగా ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలని సూచించారు. ఈ మహాసభల ద్వారా జర్నలిస్టుల అనుభవాలు, అభిప్రాయాలపై చర్చోప చర్చలు కొనసాగించి, ఫెడరేషన్ పటిష్టతకు, జర్నలిస్టుల ఆర్థిక అభివృద్ధికి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి జర్నలిస్ట్ జిల్లా మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ముందుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ 16 వ వ్యవస్థాపక వార్షికోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు, పోషకాహారం ప్యాకెట్లు పంపిణీ చేశారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, నివేశన స్థలాలతో పాటు ప్రభుత్వమే ఇల్లు నిర్మించాలి, జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత భీమా, కార్పొరేట్ స్థాయి వైద్యం, చదువు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సహోదరులు రవికాంత్, మోచర్ల మహేష్, మాపర్తి జీవన్ ప్రసాద్, మల్లి కుమార్, వంగ రవికుమార్, కుప్పాల రంగారావు పాల్గొన్నారు.

## కాండ్రు శ్యామ్ కుమర్ కు ఉద్యోగం మరియు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: డిబిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు నాగేశ్వరరావు.



ఎన్ టి ఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: కంచికచర్ల గ్రామంలో దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్ ను కిడ్నాప్ చేసి దాడి చేసిన ఘటనలో అతనికి ఉద్యోగం మరియు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడలో ఆదివారం మధ్యాహ్నం గొల్లపూడి ఆంధ్ర హాస్పటల్ లో చికిత్స పొందుతున్న కాండ్రు శ్యాం కుమార్ ను అతని,అమ్మ గారిని కలిసి ధైర్యం చెప్పి మీకు చాలామంది అండగా ఉంటామని చెప్పారు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల రాయితీలు సాదిద్దం అని అన్నారు బాధితుడిని కలిసిన వారిలో డిబిపిఎస్ మరియు దళిత సంఘాల నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా అన్నవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఘటన హేయమైన చర్యని నేటికీ కూడా దళితులపై దాడులు, మానభంగాలు,కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు.ఏ ప్రభుత్వం మారిన దాడులు ఆగటం లేదని అన్నారు.ముద్దాయిలకు శిక్షలు పడకుండా చాలా కేసులలో తప్పించుకుంటున్నారని అన్నారు.అందువలన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి తో ముద్దాయిలకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సరిఅయిన ఆదేశాలు ఇచ్చి చిత్త సుద్దిని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిబిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీతల శ్యామ్ కుమార్, రాష్ట్ర దళితసంఘనాయుకూలు కాసాని గనేష్ , చర్మకార సంఘ నాయుకులు పల్లికంటి నాగేశ్వరరావు ప్రజా సంఘాల జిల్లా నాయకులు గొల్లపూడి నివాసి సుదీర్ బాబు ,తదితరులు పాల్గొన్నారు.

## టీడీపి పాలన అంతా దేవాలయాలు కూల్చడం, దోచుకోవడమే: మంత్రులు పెద్దిరెడ్డి , జోగి

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ నందిగామ సురేష్ మాట్లాడుతూ జగన్ భయపెట్టాడు కనకే మీడియా ముందు లొకేషన్ పెడుతున్నాడని తెలిపారు. అవినీతి చేసినందునే చంద్రబాబు 50 రోజులపాటు జైల్లో ఉన్నాడని చెప్పారు. వంగవీటి మోహనరంగా పెట్టుకున్న వ్యక్తి చంద్రబాబుని విమర్శించాడు. పోటీ చేసే ధైర్యం లేక పార్టీను అద్దెకు అప్పజెప్పాడని పవన్ పై విమర్శించారు. రాష్ట్రంలో సంపదంత చంద్రబాబు ఆయన కొడుకు తిని రోడ్లు వేయలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేల్లంపల్లి శ్రీనివాస్, ఎంపీ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ రాహుల్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి స్థానిక కార్పొరేటర్లు తో పాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం.పీ.ఎస్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం..




బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి : కాశినాయన మండలంలోని వరికుంట్ల విచారణలో ఉన్న సుమారు 300 మంది వృద్ధులకు మరియు చూపు తక్కువైన మహిళలకు, పురుషులకు, ఎం పి ఎస్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వరికుంట్ల విచారణ గురువులు రె వడెంట్, ఫాదర్ జయరాజ్ తెలిపారు. ఆదివారం దివ్యబలి పూజ అనంతరం, ఉచిత కంటి చికిత్స పొందుటకు వచ్చిన వారికి ఉచిత కంటి పరీక్షలు, మరియు మందులు, పంపిణీచేశారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ జయరాజు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల క్యాథలిక్ క్రైస్తవ సోదరులకు కడప డయాసిస్ ఎంపీ ఎస్ ఎస్ఎస్ డైరెక్టర్ రెవడెండ్ ఫాదర్, తలారి బాలరాజ్ మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విచ్చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎంపీఎస్ఎస్ ఎస్ కోఆర్డినేటర్ బాలశౌరి, జా కోబు,మరియన్న గ్రామ ఉపదేశులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల ముఖ్య నాయకులు, విద్యార్థి జేఏసీ నాయకులు భారీగా చేరారు. వీరంతా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కొడంగల్ ఎమ్మెల్యే అనుచరులు పల్లెగడ్డ వెంకటయ్య, గడ్డం రవి, చందు, నర్సింహులు గౌడ్, మద్దూరు మండలానికి చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్ల ఈశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ డి.వెంకట్‌రెడ్డి, సర్పంచులు ఎస్.లింగారెడ్డి, ఎం.యాదగిరి, మాజీ సర్పంచ్ ఏ.సుబ్బారెడ్డి, ఇతర సీనియర్ నాయకులు, పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన ఎంపీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ వెంకటేశం, ఉపసర్పంచ్ కుంట రేవతి-లింగమూర్తి, వార్డు సభ్యులు, పలువురు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. సికింద్రాబాద్, తుంగతుర్తి నియోజకవర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్ నివాసంలో రేవంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## నిజాయితీకి , నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం ఆర్య వైశ్యులు: టీజీ వెంకటేష్



కర్నూలు..: వ్యాపార రంగంలో నిజాయితీకి, నిబద్ధతకు ఆర్యవైశ్యులు నిదర్శనంగా నిలుస్తారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఆదివారం ఆదోని పట్టణంలో జరిగిన కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, ఆర్యవైశ్యులు కష్టపడి వ్యాపారాలు చేస్తూ, వీలైనంతవరకు దానధర్మాలు చేసేవారేనని అన్నారు. ఆర్యవైశ్యులు ఇప్పుడు ప్రతి రంగంలోనూ తమదైన శైలిలో రాణిస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని టీజీ వెంకటేష్ అన్నారు.గతంలో ఉన్నటువంటి కమిటీ అక్రమంగా మహాసభ పగ్గాలు చేజిక్కించుకుని ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని టీజీ అన్నారు. మహాసభ ఏర్పడినప్పటి నుంచి ఎన్నో విలువైన కార్యక్రమాలు చేస్తుంటే, గత కమిటీ మాత్రం వాటన్నిటిని నీరుగార్చిందని అన్నారు. రోశయ్య లాంటి పెద్దల కృషితో మహా వృక్షంలా ఏర్పడినటువంటి ఆర్యవైశ్య మహాసభ పక్కదారి పడుతుంటే చూడలేక గత కమిటీ వారిని తొలగించి మహాసభకు నూతన కమిటీని ఎన్నుకునేలా చేసామని టీజీ వెంకటేష్ తెలిపారు. కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ రాబోయే తరాల వారికి ఆదర్శంగా ఉంటూ, మరింత ఉన్నతమైన సేవా కార్యక్రమాలు చేపట్టాలని టీజీ వెంకటేష్ కోరారు. .ఆర్యవైశ్య మహాసభ నాయకులు చేపట్టబోయే ఎటువంటి కార్యక్రమానికి అయినా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని టీజీ తెలిపారు. అలాగే తాను పుట్టిన ఆదోని ప్రాంతంలో ఐదు కోట్ల రూపాయల్లో వాసవి మాత ఆలయం, ఆర్యవైశ్య హాస్టల్ ఏర్పాటు చేయాలని తలచినట్లు తెలిపారు. అందుకు త్వరలోనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పనులు ప్రారంభిస్తామని టీజీ వెంకటేష్ ప్రకటించారు. ప్రపంచంలో ఏ మూలన ఉన్న ఆర్యవైశ్యులు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్న రామ సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ సీనియర్ నాయకులు విట్ట రమేష్, విటల్ శెట్టి, ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు మిరియాల బద్రీనాథ్, పనిభూషణ్ , వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. టేష్ అన్నారు. ఈరోజు ఆదోని పట్టణంలో జరిగిన కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, ఆర్యవైశ్యులు కష్టపడి వ్యాపారాలు చేస్తూ, వీలైనంతవరకు దానధర్మాలు చేసేవారేనని అన్నారు.

ఆర్యవైశ్యులు ఇప్పుడు ప్రతి రంగంలోనూ తమదైన శైలిలో రాణిస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని టీజీ వెంకటేష్ అన్నారు. గతంలో ఉన్నటువంటి కమిటీ అక్రమంగా మహాసభ పగ్గాలు చేజిక్కించుకుని ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని టీజీ అన్నారు. మహాసభ ఏర్పడినప్పటి నుంచి ఎన్నో విలువైన కార్యక్రమాలు చేస్తుంటే, గత కమిటీ మాత్రం వాటన్నిటిని నీరుగార్చిందని అన్నారు. రోశయ్య లాంటి పెద్దల కృషితో మహా వృక్షంలా ఏర్పడినటువంటి ఆర్యవైశ్య మహాసభ పక్కదారి పడుతుంటే చూడలేక గత కమిటీ వారిని తొలగించి మహాసభకు నూతన కమిటీని ఎన్నుకునేలా చేసామని టీజీ వెంకటేష్ తెలిపారు. కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ రాబోయే తరాల వారికి ఆదర్శంగా ఉంటూ, మరింత ఉన్నతమైన సేవా కార్యక్రమాలు చేపట్టాలని టీజీ వెంకటేష్ కోరారు. ఆర్యవైశ్య మహాసభ నాయకులు చేపట్టబోయే ఎటువంటి కార్యక్రమానికి అయినా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని టీజీ తెలిపారు. అలాగే తాను పుట్టిన ఆదోని ప్రాంతంలో ఐదు కోట్ల రూపాయల్లో వాసవి మాత ఆలయం, ఆర్యవైశ్య హాస్టల్ ఏర్పాటు చేయాలని తలచినట్లు తెలిపారు. అందుకు త్వరలోనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పనులు ప్రారంభిస్తామని టీజీ వెంకటేష్ ప్రకటించారు. ప్రపంచంలో ఏ మూలన ఉన్న ఆర్యవైశ్యులు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్న రామ సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ సీనియర్ నాయకులు విట్ట రమేష్, విటల్ శెట్టి, ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు మిరియాల బద్రీనాథ్, పనిభూషణ్ , వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయండి: సిపిఎం




వత్సవాయి నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి:ఈనెల 15న జరగబోయే విజయవాడలో జరగబోయే ప్రజార క్షణ భేరి జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ నాయ కులు పోస్టర్ ను ఆవిష్కరించారుఈ సందర్భంగా జి ల్లా నాయకులు సిహెచ్ హనుమంతరావు నాయకు లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు లు కార్మికుల హక్కులను కాలు రాస్తున్న ప్రజా, కార్మిక హక్కులను పరిష్కరించడంలో విఫలమైందని జగన్, చంద్రబాబు పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్ర త్యేక హెూదా యోజన హామీలు పడ్డ ప్రాంతాలకు ని ధులు కేంద్ర విద్యాసంస్థల ఏర్పాటు కు విభజన చ ట్టంలో ఉన్న నోరు విప్పడం లేదని రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీతో పోరాడకుండా తమ వ్యక్తిగత స్వార్థం కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్ట రాన్ని ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ విధానాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని సిపి ఎం పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగుతుందని ప్రజలందరూ సభలో పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండ ల కార్యదర్శి తమ్మినేని రమేష్ ,మండల కమిటీసభ్యు లు కె.కొండయ్య బి.రాము తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి జగన్‌మెహనరెడ్డికి బుద్ధి చెప్పాడి: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : దళిత వర్గాలనకు తీవ్ర అన్యాయం చేసిని జగన్‌మెహనరెడ్డి దళిత ద్రోహి అని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక కొతిబోమ్మ సెంటర్‌లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగన్‌మెహనరెడ్డి మీ బిడ్డను నేను చెప్పుకుంటు 4 సంవత్సరాలుగా దళితులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కంచికచర్లలో దళిత యువకుడు శ్యామ్‌పై దాడి చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకులేదన్నారు. దళిత వ్యతిరేక ప్రభుత్వాని కూలగొట్టడంలో ప్రతి దళితులు భాగస్వాములు కావలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ,రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, మహిళ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు కంచర్ల సుధాకర్, మద్దాల ఇస్సాక్, దాసు శ్యాంప్రసాద్ ఆకునూరి కనకాంబరం, అద్దంకి రాజకుమార్, సాలి నవీన్, కొడాలి బాలు, తేరా మార్కారాజ్, కొప్పుల వెంకటేశ్వరరావు, నత్త కుమార్‌రాజా, వేమూరి సుజాత, మజ్జాడ నాగరాజు, షేక్ జానీ షరీఫ్, గొర్ల శ్రీలక్ష్మి, పొట్లూరు రమాదేవి, రామథేని వేణు, రెడ్డి షణ్ముఖ, సయ్యద్ జబీన్, షేక్ కరిముల్లా, నల్లూరి రామకృష్ణ, దాసరి భాను, తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ గోర్జి సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకలు



గుడివాడ : స్థానిక శ్రీరాంపురంలోని వెలమ సంక్షేమ సంఘ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఆదివారం డాక్టర్ గొర్జి సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవరత్నాల కమిటీ వైస్ చైర్మన్ అంకేంరెడ్డి నారాయణమూర్తి గోర్జితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా పలువురు గోర్జిని దుశాల్వతో, పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘ నాయకలు తెంటు సత్య, తిరుపతి నాయుడు, ముకల అప్పారావు, గులిపల్లి ప్రభాకరరావు, పూడి సుధాకర్, గంటా చంద్రశేఖర్, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ మహాజనచే పేద విద్యార్థులకు పారితోషకాలు పంపిణి



గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్ లోని జీవీ పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్‌లో కమ్మ మహాజన సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు రూ.85 లక్షల విద్యాపారితోషక చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ బ్యాంక్ మేనేజర్ అరికేపూడి వీరబ్రహ్మారావు మాట్లాడుతూ సమాజ ఉన్నతికి మహా జన సంఘం చేస్తున్న సేవలను అభినందించారు. విద్యా పురస్కారాలు అందుకున్న విద్యార్థులు, అనుకున్న లక్ష్యాలను సాధించుకొని ఉన్నత స్థితికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘ నాయకులు డా॥ మన్నెం భవానిశంకర్, డా॥ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏకెసి చటర్జీ, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నెలలో పల్నాటి వీరారాధన ఉత్సవాలు

**పల్నాటి చరిత్ర ఎంతో ఘనం.. అభివృద్ధి సూన్యం**

**వసతులు, మంచినీరు లేక ప్రతియేటా ఆచారవంతుల ఇబ్బందులు**

**ఎడారిని తలపిస్తున్న కారంపూడి వీర్ల గుడి ప్రాంతం**

**ఉత్సవాల సమయంలో తప్ప మిగితా సమయంలో కన్నెత్తిచూడని**

**పంచాయతీ అధికారులు, దేవాదాయ శాఖ**



కారంపూడి..నవంబర్05...ప్రజాపాలన... ప్రతినిధి : పౌరుషాల పురిటిగడ్డ పలనాటి సీమ నాటి రణక్షేత్రమే నేటి కార్యమపూడి దాయాదుల పోరులో భాగంగా మహాభారతాన్ని తలపించేదే ఈ పల్నాటి చరిత్ర ఆంధ్ర కురుక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన పలనాటి యుద్ధం తెలుగు చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం. ఈ ప్రాంతంలో పల్లవులు నివసించారు అందువలనే ఒకప్పటి పల్లవనాడుని నేడు పల్నాడు గా పిలవబడుతుంది. వీరులను స్మరించుకుంటూ చేసే ఉత్సవాలు ప్రపంచంలో రోమ్ దేశంలో చేపట్టగా రెండవది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ లో పల్నాడు జిల్లలోని నాటి కార్యమపూడి నేటి కారంపూడి లో జరుగుతాయి. 11వ శతాబ్దంలో కార్యమపూడిలో పలనాటి యుద్ధం జరిగింది అని చరిత్ర చెపుతుంది. బ్రహ్మనాయుడు, నాయకురాలు నాగమ్మలకు మధ్య ఆధిపత్య పోరులో భాగమే ఈ పలనాటి యుద్ధం. కార్తీక పౌర్ణమి రోజున పోతురాజు కు పడిగం కట్టి ప్రతి ఏటా కార్తీక అమావాస్య రోజు పలనాటి ఉత్సవాలు కారంపూడిలో ప్రారంభమై ఐదు రోజుల పాటు ఎంతో ఘనంగా జరుగుతాయి. కార్తీక అమావాస్య రోజునే పలనాటి వీరారాధన ఉత్సవాలు ఎందుకు ప్రారంభం అవుతాయి అంటే పలనాటి యుద్ధ సమయంలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు కారంపూడిలోని నాగులేరు ప్రక్కనే గల రణక్షేత్రంలో యుద్ధం జరిగినట్లు చరిత్ర చెపుతుంది. ఆ యుద్ధంలో అమరులైన వీరులను స్మరించుకోవాలనే ఉద్దేశంతో ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కారంపూడిలో వీరుల దేవాలయాన్ని ఔరంగజెబ్ పాలనలో జఫార్, ఫారిద్ అనే సైన్యధిపతులు నిర్మించారని చరిత్ర చెపుతుంది. అలాంటి ఎంతో ఘనచరిత్ర గల వీరుల దేవాలయం అభివృద్ధికి అమడదూరంలో ఉందని చెప్పవచ్చు.వీరారాధనఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో నివసిస్తున్న వీరాచారవంతులు కచ్చితంగా కారంపూడి ఉత్సవాలలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఉత్సవాలు పిడుగు వంశం వారి ఆధ్వర్యంలో ప్రతి యేటా ఘనంగా జరుగుతాయి. ఉత్సవాల బాధ్యతను పిడుగు వంశం వారికీ స్వయంగా బ్రహ్మనాయుడు ఏ అప్పచెప్పినట్లు చరిత్ర చెపుతుంది. పలనాటి చరిత్రకు ఎంతో విశిష్టత ఉన్నప్పటికీ ఉత్సవాలకు వచ్చే భక్తులకు వసతులు లేక ఆలయప్రాంగణంలో బండల మీద లేదా కారంపూడిలోని వివిధ పాఠశాలలలో వసతులు ఏర్పాటు చేసుకోవలసిన పరిస్థితి కనపడుతుంది. వీర్ల గుడి ప్రాంగణంలో చరిత్ర చిహ్నాలు కూడా చెదిరిపోయే ప్రమాదం ఉంది తిరునాళ్ల సమయంలో మహిళలు ఇబ్బందులు చెప్పలేనివి కనీసం వారి కోసం తూతూ మంత్రంగా స్నాన ఘట్టలు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి ఉత్సవాల సమయంలో చేతులు దులుపుకుంటారు. వీర్లగుడి ప్రాంతం ఎడారిని తలపిస్తుంది పిచ్చి చెట్లతో ఆ ప్రాంతమంతా అద్వానంగా కనివిస్తుంది దేవాలయం చుట్టూ వీరారాధన ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో కనీసం పారిశుధ్య పనులు కూడా చేపట్టని పరిస్థితి. వీర్ల దేవాలయంలో కనీసం నీటి వసతులు కూడా కరువాయ్యాయని చెప్పవచ్చు. మహిళల కోసం స్నానాలు తరువాత బట్టలు మార్చుకునేందుకు రెండు గదులను దివంగత నేత వైయస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో మహిళల కోసం నిర్మించారు. ఉత్సవాల సమయంలో తప్ప ఎప్పుడు ఆ గదులు తాళాలు వేసే ఉంటాయి తప్ప భక్తులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు అన్నా ప్రచారం వినబడుతుంది. దేవాలయ ప్రాంగణం ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో అంధకారంగా ఉంటుంది పలనాటి చరిత్రను చాటిచెప్పే కారంపూడిలోని వీర్ల దేవాలయ అభివృద్ధిని పట్టించుకునే నాధులే కరువయ్యారని చెప్పవచ్చు. గత ఏడాది జరిగిన ఉత్సవాలకు మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి పలనాటి ఉత్సవాల ముఖ్యంగా చాపకుడు కార్యక్రమనికి జిల్లా పరిషత్ సభ్యులు అభ్యర్థన మేరకు జిల్లా పరిషత్ నుండి రెండు లక్షల నిధులు మంజూరు చేయించారు. పలనాటి ఉత్సవాలలో అతి ప్రధానమైనది మూడవ రోజు మందపోరు కార్యక్రమంలో భాగంగా అలనాడు బ్రహ్మనాయుడు కులమతాలకు అతీతంగా చేపట్టిన చాపకుడు కార్యక్రమన్ని ఇప్పటికి నిర్వహిస్తూనే ఉంటారు. ఈ చాపకుడు కార్యక్రమనికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, ఆర్థిక సహాయాన్ని అందించి ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ఈసారి జరిగే ఉత్సవాలకు ఎమ్మెల్యే పిన్నెల్లి.రామకృష్ణరెడ్డి , ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు లు ప్రత్యేక శ్రద్ధ వహించి పలనాటి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నుండి 50 లక్షల నిధులు మంజూరు చేయించాలని వీరాచారవంతులు కోరుతున్నారు. ఇదిఇలా ఉండగా ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో కనీసం కన్నెత్తి చూడరు అధికారులు ఇప్పటికైనా పలనాటి ఉత్సవాలకు సమయం దెగ్గర పడుతుండటంతో ముఖ్యంగా పంచాయతీ, రెవిన్యూ, దేవాదాయ, విద్యుత్, నీటిపారుదల శాఖ, ఎన్ఎస్పి అధికారులు మండలస్థాయి అధికారులైనా తహసీల్దార్, ఎంపిడిఓ లు పలనాటి ఉత్సవాల పై ఇప్పటి నుండే ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఉత్సవాలకు వచ్చే భక్తులకు కనీస సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని పలనాటి వీరాచారావంతులు అధికారులను కోరుతున్నారు.

## భవిష్యత్తుకు గ్యారంటీ ఇది బాబు ష్యూరిటీ



నరసాపురం, నవంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతిపాదినేత నారా చంద్రబాబు నాయుడు మహానాడులో రైతులకు మహిళలకు యువతకు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం పట్టణంలోని 32, 42, 44 బూత్ ల పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్, నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు.లు పాల్గొని ఇంటింటికి వెళ్లి రైతులకు, మహిళలకు, యువతకు భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించి భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను అందజేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అవినీతి, అరాచకం రాజ్యమేలుతుందని రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్నా, మహిళా సాధికారిత రావాలన్నా, యువతకు ఉద్యోగాలు కావాలన్నా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కనీసం సాధించి చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావడం తధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, మరియు బూత్ కన్వీనర్లు షేక్ యూనిస్ బేగం, ఎండి మౌలాలి ఖాన్, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌కు దళితులు గుణపాఠం చెప్పాలి



భీమవరం, నవంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : అధికార పార్టీ రౌడీలు కంచికచర్లలో దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్ పై చేసిన అమానుష దాడిని భీమవరం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్దు ఏసుపాదం మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గం రెచ్చిపోయి దళితులపై అనేక దాడుల చేస్తున్నారని అందుకు నిదర్శనమే కంచికచర్లలో శ్యాంపై దాడిచేసి మూత్రం తాగమనడం అతి నీచాతి దుర్మార్గపు చర్యని దాడిని ఖండించారు. నరసాపురం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబు మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టిన తర్వాత దళిత సోదరులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాపులు, బెదిరింపులు అధికమయ్యాయని ఒంగోలులో నవీన్ పై మూత్రం పోసి అవమానించారని, నకిరేకల్లో శ్రీనివాసరెడ్డి గిరిజన యువతిపై ట్రాక్టర్ ఎక్కించి హత్య చేశాడని, సీఎం తాడేపల్లి ప్యాలెస్ దగ్గర వెంకటరెడ్డి దళిత యువతిపై అత్యాచారం చేశాడని, రాజధానికి భూములు ఇచ్చిన దళిత రైతులకు చేతులకు బేడీలు వేశారని అనేక సంఘటనలు, దాడులు రాష్ట్రంలో జరుగుతున్నా వైసీపీ దళిత మంత్రులు ఎమ్మెల్యేలు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో 6 వేల మంది దళితులపై జరిగిన దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు ఏ ప్రభుత్వంలోనూ జరగలేదని రానున్న ఎన్నికలలో దళితులంతా వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి జగన్ కు గుణపాఠం చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు రేవు వెంకన్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆడిదేల చిరంజీవి, మాజీ కౌన్సిలర్ కందికట్ల జోషి, పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనపర్తి కృష్ణప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షుడు మాత సురేష్, పార్టీ నాయకులు గంటా త్రిమూర్తులు, కోళ్ల నాగబాబు, చెల్లబోయిన సుబ్బారావు, పాలా శ్రీరామదాసు, చెల్లబోయిన గోవింద్, జంపన ధనరాజ్, నేదునూరి గంగాధర తిలక్, దొంగ వెంకటేశ్వరరావు, గండి భూషణం, మరపట్ల శ్యాంబాబు, యలమంచిలి శ్రీనివాస్, ఎస్.కె రబ్బాని, కోళ్ల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా షాపులు నిర్వహించుకొనే వారు ముందస్తు పర్మిషన్ తీసుకోవాలి: ఎస్సై

వత్సవాయి నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: దీపా వళి పండుగను పురస్కరించుకొని వ్యాపారస్తులు బా ణసంచా దుకాణాలు నిర్వహించదల్చిన వారు ముం దస్తుగా పోలీస్ స్టేషన్ దగ్గర పర్మిషన్ తీసుకొని దుకా ణాలు నడుపుకోవచ్చని ఎస్సై ఒక ప్రకటనలో తెలి పారుఅనుమతులు లేకుండా మందు గుండు సామా ను బాణాసంచా ఎవరివద్దనైనా ఉంచుకున్నా, అమ్మ దలుచుకున్నా తయారు చేయాలనుకున్నా.వారిపై క్రి మినల్ కేసు లు నమోదు చేయబడతాయి. చట్టపర మైనటువంటి కఠిన చర్యలు తీసుకొనబడతాయన్నా రు కావున వ్యాపారస్తులు తగిన విధంగా మందు గుం డు సామాను కలిగి ఉండటం పట్ల అమ్మటం పట్ల త యారు చేయడం పట్ల తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలన్న విషయంపై జాగ్రత్త వహించాలన్నారు

## జగన్ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయింది



నూజివీడు, నవంబర్ 05, ప్రజాపాలన ప్రతినిధి: జగన్ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని నూజివీడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు హరికోటి సంగీతరావు అన్నారు. నూజివీడు మండలం బోరువంచ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులపై పెరుగుతున్న దాడులను నిరసిస్తూ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వైద్యాధికారిపై దాడితో మొదలు దళిత డ్రైవర్ నీ వైసిపి ఎమ్మెల్సీ అతిదారుణంగా చంపిన విషయంలోనూ, గుంటూరులో దళిత విద్యార్థిపై కత్తితో దాడి చేసి హత్య చేసిన అంశంలోనూ తాజాగా కంచికచర్లలో దళిత విద్యార్థిపై విచక్షణారహితంగా దాడి వరకు జగన్ ప్రభుత్వం ఏమి పట్టించుకోలేని విధంగా వ్యవహరిస్తుందన్నారు. పేరుకు మాత్రం నా ఎస్సీలు, నా ఎస్టీలు అని ప్రగల్భాలు పలికే జగన్ వారికి ఉపయోగపడే దాదాపు పాతిక ప్రభుత్వ పథకాలను రద్దుచేసి ఎస్సీలకు తీవ్ర అన్యాయం చేశాడన్నారు. చివరికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సైతం అపహాస్య పాలు చేసేలా, పై కేసుల్లో కనీస స్పందన సైతం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న కేసులపై దృష్టి సారించి గవర్నర్ తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సంగీతరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ, మండల ఎస్సీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 06, నవంబరు 2023

# జర్నలిస్టులకు రక్షణ కరువు

ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర వహిస్తుంటారు. నిర్భయంగా, నిష్పక్షపాతంగా వారు ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియ చెప్పనిదే నిరంకుశ రాజ్యంగా మారే ప్రమాదం ఉంది. అయితే అనేక వత్తిడుల మధ్య నేడు జర్నలిస్టులు తమ విధులను నిర్వహించాల్సి వస్తున్నది. వారికి రక్షణ కల్పించవలసిన వ్యవస్థలే వారి పట్ల కరకుగా వ్యవహరిస్తున్నాయి. మీడియా సిబ్బందిపై జరిగిన దాడులలో 42 శాతం దాడులను చట్టాన్ని అమలు చేసే సంస్థలే చేశాయని తాజాగా ఐక్యరాజ్య సమితికి చెందిన యునెస్కో విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. ఈ దాడుల బాధితులలో 28 శాతం మంది జర్నలిస్టులు మహిళలు కావడం గమనార్హం. చివరకు హత్యలకు గురవుతున్న జర్నలిస్టుల కేసుల విషయంలో కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.గత మూడు దశాబ్దాలుగా జర్నలిజం ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన వృత్తులలో ఒకటిగా మారుతుందని ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. తమ పనిని నిర్వహించే క్రమంలో 1600 మంది జర్నలిస్టులు మరణించారని యునెస్కో నివేదిక తెలుపుతున్నది. యునెస్కో అంచనాల ప్రకారం కేవలం పదికి ఒక కేసులో మాత్రమే ఈ నేరాలకు బాధ్యులు చట్టం ముందు విచారణను ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయ చట్టం, ఇతర ఒప్పందాల ప్రకారం జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలను పూర్తిగా విచారించి బాధ్యులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవడంలో దేశాలు భయంకరమైన వైఫల్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ చట్టం ప్రకారం జర్నలిస్టులపై జరిగిన దాడులపై తక్షణమే, పూర్తిగా, స్వతంత్రంగా దర్యాప్తు చేయడం, బాధ్యులను విచారించడం ప్రభుత్వాల బాధ్యత. పలు అంతర్జాతీయ, ప్రాంతీయ మానవ హక్కుల సాధనాలు, అలాగే అనేక ఐక్యరాజ్య సమితి ప్రోటోకాల్స్, తీర్మానాలు జాతీయ ప్రభుత్వాలపై గల ఇటువంటి బాధ్యతలను స్పష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలకు ప్రభుత్వాలు సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించాలని కోరుతున్నాయి. గత నవంబర్ 2022లో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల ప్రతినిధులు వియన్నాలో సమావేశమై జర్నలిస్టుల భద్రతను కాపాడేందుకు తమ కట్టుబాట్లను బహిరంగంగా పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులపై జరుగుతున్న నేరాలకు శిక్షలు లేకుండా ఉండే పరిస్థితులను పరిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. జర్నలిస్టుల భద్రత, శిక్షార్హత సమస్యపై ఐక్యరాజ్య సమితి కార్యాచరణ ప్రణాళిక 10 సంవత్సరాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సమావేశం జరిగింది. అయినా పరిస్థితులలో పెద్దగా మార్పు కనిపించడం లేదు.ప్రస్తుతం గాజా, ఉక్రెయిన్, హైతీ, ఇథియోపియా, సహేల్, యెమెన్‌లతో సహా ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ఘర్షణలు, సాయుధ తిరుగుబాట్లు చెలరేగుతున్నందున జర్నలిస్టుల విధి నిర్వహణ పెను సవాళ్ళతో కూడుకొంటున్నది. వారిపై జరిగే నేరాలను పరిశోధించే ప్రభుత్వ బాధ్యత ఇటువంటి ప్రాంతాలలో అదృశ్యం అవుతున్నది. సాయుధ సంఘర్షణ పరిస్థితులలో జర్నలిస్టులు, మీడియా ఉద్యోగుల భద్రతను కాపాడేందుకు అంతర్జాతీయ చట్టం, అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం చట్టబద్ధంగా ప్రభుత్వాలు వ్యవహరించాల్సి ఉంది. సాయుధ సంఘర్షణ సమయంలో జర్నలిస్టుపై ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం యుద్ధ నేరంగా పరిగణించి దర్యాప్తు జరపాల్సి వున్నప్పటికీ ఆ విధంగా జరగడం లేదు. తాజాగా కమిటీ టు జర్నలిస్ట్స్ (సిపిజె) విడుదల చేసిన నివేదిక ప్రకారం గత దశాబ్ద కాలంలో 263 జర్నలిస్టులకు సంబంధించిన హత్యలలో 80 శాతం కేసులలో న్యాయం జరగనే లేదు. అంటే వారి హత్యలకు బాధ్యులైన వారిని చట్టం ముందు దోషులుగా తేల్చే ప్రయత్నం జరగలేదు. 'జర్నలిస్టు హత్యలకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యం, నిరంకుశ వ్యవస్థలు గల దేశాలలో దాదాపు 80 శాతం కేసులలో శిక్షలు విధించకపోవడంలో సందేశం స్పష్టంగా ఉంది. జర్నలిస్టులు రాజకీయ క్రీడలకు బలవుతున్నారు' అని సిపిజె అధ్యక్షుడు జోడీ గిన్స్‌బర్గ్ ఆవేదన వ్యక్తం చేశారు.హత్య అనేది సెన్సార్ షిప్‌కు అంతిమ రూపం. వేగవంతమైన, పారదర్శకమైన, స్వతంత్ర స్థానిక దర్యాప్తులు కీలకమైనవి. రాజకీయ సంకల్పం ఉంటే గాని తమ వృత్తిపరమైన విధులు నిర్వహిస్తున్న సమయంలో హత్యకు గురవుతున్న జర్నలిస్టుల కేసులలో విస్తృతమైన శిక్షార్హతను నిరోధిస్తున్న న్యాయ మార్గాన్ని మార్చగలదు' అని తెలిపారు. చివరకు ఎన్నికల సమయంలో నిర్భయంగా వార్తా కథనాలు ప్రచురించకుండా నిరోధించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లో ఎన్నికల సమయంలో పాత్రికేయులపై జరుగుతున్న దాడులకు సంబంధించి యునెస్కో రూపొందించిన నివేదిక ప్రకారం 2019 నుండి 2022 జూన్ వరకూ 70 దేశాల్లో 89 దాడులు జరిగాయి. ఎన్నికల సందర్భంగా అనేక మంది పాత్రికేయులను నిర్బంధించడం జరుగుతుంది.అయితే కొందరిని తాత్కాలికంగా అరెస్ట్ చేయడం,మరి కొందరిపై మోపిన ఆరోపణల్ని ఆ తర్వాత వెనక్కి తీసుకోవడం జరుగుతున్నది.నిరసన ప్రదర్శనలకు సంబంధించిన వార్తలను అందించే సమయంలో చాలా మంది పాత్రికేయులు అరెస్టులకు గురవుతున్నారు. నవంబర్ 2న 'జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగిన నేరాలకు శిక్షార్హత లేని అంతర్జాతీయ దినోత్సవం' సందర్భంగా సిపిజె విడుదల చేసిన 'శిక్షలు లేని సూచిక' ఇటువంటి ధోరణులు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నట్లు వెల్లడి చేస్తుంది. సోమాలియా, ఇరాక్, మెక్సికో, ఫిలిప్పీన్స్, పాకిస్తాన్, భారత దేశంలలో ఈ సూచిక ప్రారంభించిన 2008 నుండి ప్రతి ఏడాది ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఉండటం గమనార్హం. సిరియా, దక్షిణ సూడాన్, అఫ్ఘానిస్తాన్, బ్రెజిల్ లలో కూడా నిరంతర ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి. నిర్భయంగా వార్తాకథనాలు రాసిన పాత్రికేయుల పట్ల ప్రతీకారంతో వ్యవహరిస్తూ హత్యలకు గురైన వారి కేసుల విషయంలో న్యాయబద్ధంగా వ్యవహరించడం లేదని ఈ సూచిక స్పష్టం చేస్తుంది. సిపిజె దృష్టికి వచ్చిన పాత్రికేయుల హత్యలకు సంబంధించిన ఘటనలలో 1992 నుండి నేరస్థులను దోషులుగా నిర్ధారించబడటం కేవలం 47 మంది జర్నలిస్టుల విషయంలోనే జరిగిన్నట్లు కనుగొన్నారు. అంటే వారి దృష్టికి వచ్చిన కేసులలో 5 శాతం కన్నా తక్కువ కేసులలోనే నేర విచారణ క్రమబద్ధంగా జరుగుతున్నట్లు తేలుతుంది. ఆయా దేశాల అంతర్గత రాజకీయాలు, అంతర్జాతీయ ఒత్తిడిలో మార్పులు జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో సహాయపడతాయని సిపిజె భావిస్తున్నది. 1988లో హత్యకు గురైన పెరువియన్ జర్నలిస్ట్ హ్యూగో బుస్టియోస్ సావేద్రా విషయంలో ఇదే జరిగింది. పెరూ మాజీ ఆర్మీ ఇంటెలిజెన్స్ చీఫ్‌కు అతని హత్యకు పాల్పడినందుకు శిక్ష పడేందుకు దాదాపు 35 ఏళ్లు పట్టింది.జెనీవాకు చెందిన ది ప్రెస్ ఎంబ్లమ్ క్యాంపెయిన్ (పిఇసి) ఇజ్రాయెల్ –హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలో చాలా మంది జర్నలిస్టులు మృతి చెందడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. వీటిని యుద్ధ నేరాలుగా పరిగణించి స్వతంత్ర దర్యాప్తులు జరిపేందుకు ఐక్యరాజ్యసమితి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సంస్థ పిలుపిచ్చింది.

# కాలుష్యపు కోరల్లో ఢిల్లీ నగరం

దేశ రాజధానిలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 దాటింది. ప్రపంచంలో నివాసయోగ్యం కాని నగరాలు ఏదైనా ఉన్నదా అంటే దానికి సమాధానం ఢిల్లీ అని చెప్పవచ్చు. తీవ్ర స్థాయిలో విషపూరిత పొగమంచు దేశ రాజధాని ఢిల్లీ మొత్తాన్ని కమ్మేసింది. దీంతో ఊపిరి పీల్చుకోవడానికి ఢిల్లీ తల్లడిల్లిపోతోంది. దేశ రాజధాని నగరం నరకంలా మారింది. ఢిల్లీలో వరుసగా మూడో రోజూ, వాయు కాలుష్యం అతి తీవ్రస్థాయిలోనే ఉంది. ఇవాళ వాయు నాణ్యత సూచీ 504కి చేరింది. జహంగీర్‌పురి ప్రాంతంలో ఈ సూచీ 702, సోనియా విహార్‌లో 618కి పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మితిమీరిన కాలుష్యంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దేశ రాజధాని నగరాన్ని నరకంగా మార్చేసిన వాయు కాలుష్యం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. కాలుష్య తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఢిల్లీలో పలు ఆంక్షలు అమలు చేస్తున్నారు. నిర్మాణ పనులపై ఆంక్షలు విధించారు. లైట్ కమర్షియల్ వాహనాలు, డీజిల్ ట్రక్కుల రాకపోకలను నిషేధించారు. భవన నిర్మాణ పనులను, కూల్చివేతలను నిషేధిస్తున్నట్లు ఢిల్లీ పర్యావరణ శాఖ ప్రకటించింది. కాలుష్యం కేవలం ఢిల్లీకే పరిమితం కావడం లేదు. రాజస్తాన్‌లోని హనుమాన్‌గఢ్, భివాడీ, శ్రీగంగానగర్, హరియాణాలోని హిసార్, ఫతేబాద్, జింద్, రోహ్‌తక్, బహదూర్‌గఢ్, సోనేపట్, కురుక్షేత్ర, కర్నాల్, ఖైతాల్, ఫరీదాబాద్, గురుగ్రామ్, ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్, బాఘ్‌పట్, మీరట్, నోయిడా, గ్రేటర్ నోయిడా తదితర ప్రాంతాల్లోనూ వాయు నాణ్యత దిగజారింది.ఢిల్లీలో విష వాయువుల గాఢత ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితుల కంటే 80 రెట్లు ఎక్కువగా ఉండడంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం కారణంగా ఢిల్లీలో దగ్గు, జలుబు, గొంతు ఇన్ఫెక్షన్లు, కంటి దురదతో ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ సీజన్‌లో ఇలా కాలుష్య తీవ్రత పెరగడం ఇదే తొలిసారి. దీంతో ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతాన్ని అతి తీవ్ర కాలుష్య జోన్‌గా గుర్తించారు. రెండు వారాలపాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఇదే పరిస్థితి. ఢిల్లీ, యుపి, హర్యానా పంజాబ్ రాష్ట్రాలలో పంటలను తగులపెట్టడం వలన అలాగే పరిశ్రమల నుండి వెలువడుతున్న విష వాయువుల వల్ల విపరీతమైన దుస్థితి ఏర్పడింది. ఈ పాపం నాది కాదు అంటే నాది కాదని రాష్ట్రాలు ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఢిల్లీలో ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వాయుకాలుష్యం ఆదివారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 507, అలాగే రెస్పిరబుల్ పార్టీకులెట్ మ్యాటర్ 538, నైట్రోజెన్ డయాక్సయిడ్ 36, సల్ఫర్ డయాక్సయిడ్



15, ఓజోన్ 75, కార్బన్ మోనాక్సయిడ్ 24 గా ఉంది. గాలి నాణ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రజలు ముఖ్యంగా వయోజనులు, పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. శ్వాసకోశ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఢిల్లీ సహా పరిసర ప్రాంత ప్రజలు గడపదాటి బయటకు రావాలంటే మాస్కు ధరించక తప్పని పరిస్థితి నెలకొంది. అందుక్కారణం కరోనా కొత్త వేవ్ కాదు.

కోరలు చాచిన వాయు కాలుష్యం ఈ దుస్థితిని తీసుకొచ్చింది. చలికాలం వచ్చిందంటే చాలు ఢిల్లీలో పీల్చే గాలి విషంగా మారుతుంది. రుతుపవనాల తిరోగమనం అనంతరం ఉత్తరాదిన ఏర్పడే ప్రత్యేక వాతావరణ పరిస్థితులు ఒక కారణమైతే మానవ తప్పిదాలు ఈ వాయు కాలుష్యం స్థాయిలను మరింత పెంచి పీల్చే గాలిని విషతుల్యం చేస్తున్నాయి. ఢిల్లీ నగరంలోని వాహన ఉద్గారాలు తోడు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా రైతులు పంట వ్యర్థాలను కాల్చడం వల్ల ఏర్పడే పొగ శీతాకాలంలో సహజసిద్ధంగా ఏర్పడే పొగమంచులో కలిసిపోయి ఊపిరి పీల్చుకోలేని ఉక్కిరిబిక్కిరి పరిస్థితి సృష్టిస్తున్నాయి. భవన నిర్మాణ పనుల కారణంగా ఏర్పడే దుమ్ము, ధూళి అన్నీ కలగలిపి గాలి నాణ్యతను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. పొల్యూషన్ మానిటరింగ్ మెకానిజం లేక, ప్రజలకు కాలుష్యం దుష్ప్రభావాలు తెలియక తీవ్ర సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. పర్యావరణ కాలుష్యం ప్రపంచ వ్యాప్తంగా సమస్యగా మారింది. ప్రభుత్వాలు అవలంబిస్తున్న పారిశ్రామిక మరియు సాంకేతిక విధానాలు ప్రకృతి విధ్వంసానికి కారణాలు అవుతున్నాయి. ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్ డయాక్సైడ్, ఆర్గాన్ మరియు నీటి ఆవిరి సమతుల్యంగా ఉంటేనే వన్యప్రాణి మరియు వ్యవసాయానికి, మానవుని అభివృద్ధికి తోడ్పడుతుంది. వాయువులు, కణాలు మరియు జీవ అణువులతో సహా హానికరమైన లేదా అధిక పరిమాణంలో ఉన్న పదార్థాలను భూమి యొక్క వాతావరణంలోకి ప్రవేశపెట్టినప్పుడు వాయు కాలుష్యం సంభవిస్తుంది. ఇది మానవులకు వ్యాధులు, అలెర్జీలు మరియు మరణానికి కారణం కావచ్చుబీ ఇది జంతువులు మరియు ఆహార పంటలు వంటి ఇతర జీవులకు కూడా హాని కలిగించవచ్చు మరియు సహజమైన లేదా నిర్మించిన వాతావరణాన్ని దెబ్బతీస్తుంది. మానవ కార్యకలాపాలు మరియు సహజ ప్రక్రియలు రెండూ వాయు కాలుష్యాన్ని సృష్టించగలవు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, వాయు కాలుష్యం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఏటా 8 మిలియన్ల మంది మరణాలకు కారణమైంది. పరిశ్రమలు, రవాణా మొదలైన ప్రజల కార్యకలాపాల ద్వారా తయారైన విష పదార్థాలు సమాజాన్ని చుట్టే గాలిని కలుషితం చేస్తాయి. ప్రధాన కాలుష్య కారకాలు దహన, చెత్తను తగులబెట్టినప్పుడు, రసాయన ప్రతిచర్యల వల్ల దుమ్ము మరియు మసి. ఆటోమొబైల్ పెట్రోలియం వాహనాల ద్వారా ఎగ్జాస్ట్ గ్యాస్ వంటి సల్ఫరస్ వాయువులో ఉండే నత్రజని ఆక్సైడ్లు . కాలుష్యం ప్రజల ఆరోగ్యన్ని , ఆస్తిని , జంతువులు మరియు మొక్కలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది, సహజ పరిస్థితులు, క్షీణత మరియు శ్వాసకోశ వ్యాధులు వంటి శ్వాసకోశ వ్యాధులు, శ్వాసనాళ ఆస్తమా (ఉబ్బసం) వంటి వివిధ వ్యాధుల ప్రేరణ. వాయు కాలుష్యం తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు కారణమయ్యే %ూవీ 2.5 ,ూవీ% 0.5 వంటి చక్కటి రేణువుల హానికరమైన పదార్థాలను కలిగి ఉంది. వేగవంతమైన పారిశ్రామికీకరణకు అనుగుణమైన బొగ్గు, ఆటోమొబైల్ ఎగ్జాస్ట్ గ్యాస్‌లో కంబషన్ పెరుగుదల, పెద్ద నగరాల్లో ఇంధనం వినియోగం వేగంగా పెరగడం వంటి పెట్రోకెమికల్ ఇంధన ఇంధనాల యొక్క అధిక వినియోగం కాలుష్యానికి కారణమని చెప్పబడింది. పర్యావరణ సాంకేతికతలు మరియు పర్యావరణం సరిగా లేకపోవడం. పరిశ్రమల ద్వారా భయంకరమైన పొగలు, వ్యర్థాలు, వాసనలు వస్తున్నా పట్టించుకోని కాలుష్య నియంత్రణ అధికారులుతో నివాసితులకు అసౌకర్యానికి అనారోగ్యానికి గురి అవుతున్నారు. వాయు కాలుష్యంతో సహా పర్యావరణ కాలుష్య నియంత్రణకు ఎంతో అవసరం. ఏసీ లు, రిఫ్రిజిరేటర్లు విపరీతంగా వాడడం వలన క్లోరోఫ్లోరో కార్బన్లు, ద్రావకాలు మరియు రిఫ్రిజిరేటర్లకు ఉపయోగించే వాయువుల ద్వారా ఓజోన్ పొరను నాశనం చేసి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ వాయువు సాంద్రత పెరగడం వల్ల గ్రీన్హౌస్ ప్రభావం వాతావరణంలో పర్యావరణ విధ్వంసం సమస్యగా దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కరోనా పారద్రోలడానికి యజ్ఞాలు యాగాలు,లైట్లు ఆర్పీ మొబత్తి వెలిగించి, చప్పట్లు కొట్టి వైరస్ ని నియంత్రించవచ్చు, కాషాయాలు త్రాగి స్వస్థత చేకూర్చమని ప్రజలకు సలహాలిస్తున్న దేశంలో. ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే లక్ష్మీదేవి ఫోటో పెడితే ఆర్థిక రంగం పరిగెడుతుంది అన్న మేధావులున్న దేశంలో కాలుష్య సమస్యకు పరిష్కారం దొరక్కపోదు.

**డా. యం సురేష్ బాబు**

# ప్రాణాలు కబళిస్తున్న ప్రమాదాలు

ఇటీవలే రెండు రోజుల క్రితం జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ వారు 2022 సం.గాను రోడ్డు ప్రమాదాలపై నివేదికను విడుదల చేశారు. మన దేశం జాతీయ, రాష్ట్ర, ఇతర రహదారులుతో అన్నీ కలిపి 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద రోడ్డు వ్యవస్థ కలిగి ఉన్నది. ఇందులో జాతీయ రహదారులు 1.32 లక్షల కి.మీ (2.1%), రాష్ట్ర రహదారులు 1.80 లక్షల కి.మీ (2.8%), ఇతర రహదారులు 60.59 లక్షల కి.మీ (95.1%) పొడవు కలిగి ఉన్నాయి. మొత్తం రవాణా వ్యవస్థలో సరుకు రవాణాలో 71%, ప్రయాణీకుల రవాణాలో 85% రోడ్డు మార్గం ద్వారానే జరుగుతున్నాయి. నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 4,61,312 రోడ్డు ప్రమాదాలలో (జాతీయ రహదారులలో 1,51,997, రాష్ట్ర రహదారులలో 1,06,682, ఇతర రహదారులలో 2,05,633) 1,68, 491 మంది ప్రాణాలు కోల్పోగా (జాతీయ రహదారులపై 61,038, రాష్ట్ర రహదారులలో 41,012, ఇతర రహదారులలో 66,441) 4,43,366 మంది గాయాలపాలయ్యారు.(జాతీయ రహదారులపై 1,44,352, రాష్ట్ర రహదారులలో 1,06,485, ఇతర రహదారులలో 1,92,529). అదే 2021 సంవత్సరంలో మొత్తం 4,12,432 రోడ్డు ప్రమాదాలలో 1,53,972 మంది మృత్యువాతపడగా 3,84,448 మంది క్షతగాత్రులయ్యారు. 2021 కంటే 2022లో పెరిగిన శాతం వరసగా 11.9 శాతం, 9.4 శాతం, 15.3 శాతంగా ఉంది. సగటున ప్రతీ గంటకు 53 ప్రమాదాలలో 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మొత్తం ప్రమాదాలలో 33.80 శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు వదులుతున్నారు. ఇందులో గుర్తు తెలియని వాహనాల వలనే అత్యధికంగా 30,486(18.10%) మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక లక్ష జనాభాకు జరుగుతున్న ప్రమాదాల సంఖ్య 2021 సం.లో 30.3 ఉండగా, 2022 సం. వచ్చేసరికి ఇది 33.5 కి పెరిగింది. 100 ప్రమాదాలలో ఎంత మంది చనిపోయారో తెలియజేసే సంఖ్యని రోడ్డు ప్రమాద తీవ్రత అంటారు. ఇది 2021 సం.లో 37.3గా ఉంటే, 2022 సం. వచ్చేసరికి 36.5కి తగ్గింది. ఈ సంఖ్య అత్యధికంగా మిజోరాం (85), బీహార్ (82.4), పంజాబ్ (77.50)గా ఉంది. మధ్యప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఈ తీవ్రత జాతీయ సగటు 36.5 కంటే తక్కువగానే ఉంది.దేశసగటు కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నా యి. దేశం మొత్తం మీద ఉన్న పది వేల వాహనాలకు 1970 సం. లో 103.5 మంది, 1980సం.లో 53.10 మంది, 1990సం.లో 28.20 మంది, 2000 సం.లో 16.2 మంది, 2010 సం.లో 10.50 మంది చనిపోగా, 2020 సం? వచ్చేసరికి 4.2 మంది మాత్రమే చనిపోయారు. చూడడానికి ఇవి తగ్గుతున్నట్టు అనిపిస్తున్నా రానురాను వాహనాలసంఖ్య పెరిగిపోతుండటంతో ప్రమాదాలు, మరణాలు ఎక్కువైపోతున్నాయి. 31 మార్చి 2020 నాటికి రిజిస్టర్ అయిన 32.6 కోట్ల వాహనాలలో ద్విచక్ర వాహనాలు 74.7%, కార్లు, జీపులు, టాక్సీలు 13.4%, ఇతర వాహనాలు 6.9%, సరుకు రవాణా వాహనాలు 4.4%, బస్సులు 0.7% వాటాలుకలిగి ఉన్నాయి. మొత్తం రహదారుల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల వాటా కేవలం 5 శాతమే అయినప్పటికీ మొత్తం ప్రమాదాలలో 56.1 శాతం ఈ రెండు రహదారుల్లో జరగడం గమనార్హం.దేశంలో 2022లో జరిగిన ప్రమాదాలలో తమిళనాడు 18,972 (12.5%) మొదటి స్థానంలో ఉండగా, కేరళ 17,627 (11.6 %), ఉత్తరప్రదేశ్ 14990 (9.9%), మధ్యప్రదేశ్ 13860 (9.1%), కర్నాటక 13384(8.8%) తరువాత నాలుగు స్థానాల్లో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ 8650(5.7%), తెలంగాణా 7505(4.9%)తో వరుసగా 7, 8 స్థానాలలో ఉన్నాయి. ప్రమాదాలకు కారణాలలో మొదటిది అతి వేగం. దీని వలన 2022 సం.లో 72.3% ప్రమాదాలు జరిగాయి. 71.2 శాతం మంది ప్రాణాలు కోల్పోయారు. 72.8% మంది గాయాల పాలయ్యారు. తరువాత కారణాలలో మద్యం లేదా డ్రగ్స్ సేవించి డ్రైవింగ్ చేయడం, ఇంకా రాంగ్ రూట్లో వెళ్ళడం , ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, మొబైల్ ఫోన్లతో డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కారులలో సీటు బెల్టు పెట్టుకోకపోవడం, లైసెన్స్ లేకుండా మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి కారణాలుతో పాటుగా గతుకులతో కూడిన రహదారులు కూడా మరో ప్రధానమైన కారణం. ఇంకా పాదాచారుల నిర్లక్ష్యం, వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలు నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాలలో ప్రయాణం చేయడం, అర్ధరాత్రి తరువాత కూడా వాహనాలు నడపడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయసు మళ్ళిన వారు డ్రైవింగ్ చేయడం, నో పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడంతో పాటుగా స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు చారలు గుర్తించకపోవడం, మలుపుల దగ్గర సైన్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వంటివి ఇతర కారణాలు. ప్రమాదాలలో కుటుంబ యజమాని మృత్యువాతపడితే ఆ కుటుంబాలు వీధినపడతారు. నైపుణ్యం గల వారు చనిపోతే వారి సేవలు లభించక దేశ జిడిపిపై ప్రభావం పడుతుంది. సరుకులతో వెళ్తున్న వాహనాలు ప్రమాదానికి గురైతే యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు పనికి రాకుండా పోతాయి.బీమా సంస్థలకు కూడా ఎంతో నష్టం వాటిల్లుతుంది. అతివేగంగా వాహనాలు నడుపరాదు. బ్లూ టూత్స్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. రాత్రి పూట రోడ్డుపై వాహనాలు నిలుపరాదు.తెల్లవారు జామున వాహనాలు డ్రైవింగ్ చేయకూడదు. జన సమూహం ఎక్కువగా ఉన్న చోట, పాఠశాలల వద్ద నిదానంగా వెళ్ళాలి.ఒకే విడతలో ఎక్కువ గంటలు ట్రక్కులు నడుపరాదు.రాత్రిళ్ళు చీకటిలో సైకిళ్లపై ప్రయాణం చేయకూడదు. ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్లు, కార్లలో ప్రయాణం చేయువారు సీటు బెల్టులు ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు. అతి వేగానికి అడ్డుకట్ట వేయడానికి రహదారుల వెంబడి ఎక్కువ సంఖ్యలో స్పీడ్ గన్స్ ఏర్పాటు చేయాలి.

# చీరాలలో మొట్టమొదటి స్మార్ట్ ఐ.సి.యు. ప్రారంభించిన అంబటి

## లైఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, బాపట్ల జిల్లా సైనిక్ బోర్డ్ వైస్ చైర్మన్, రిటైర్డ్ మేజర్ డాక్టర్ మెండు అవంతి

## లైఫ్ హాస్పిటల్ స్మార్ట్ ఐ.సి.యు.ని ప్రారంభించిన ప్రముఖ ఇండియన్ క్రికెటర్ అంబటి రాయుడు

## అత్యాధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పని చేసే ఐసియు



చీరాల, నవంబర్ 05, ప్రజాపాలన : అత్యాధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే ఐసీయూ యే, స్మార్ట్ ఐ.సి.యు అని, స్మార్ట్ ఐసీయూలో పేషెంట్ ఉంటే, డాక్టర్ పర్యవేక్షణలో 24 గంటలు ఉన్నట్లేనని, లైఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, బాపట్ల జిల్లా సైనిక్ బో ర్డ్ వైస్ చైర్మన్, రిటైర్డ్ మేజర్ డాక్టర్ మెండు అవంతి అన్నారు. చీరాల లైఫ్ హాస్పిటల్ స్మార్ట్ ఐ.సి.యు.నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా ప్రముఖ అంతర్జాతీయ ఇండియన్ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు(అంబటి రాయుడు) విచ్చేసి ప్రారంభించారు. ఇతర ప్రధాన విభాగాలను, చెన్నై విజిలెన్స్ ఎస్పి బండి గంగాధర్, ఐ.ఆర్.టి.ఎస్.అధికారి



ఎన్.హరికుమార్, ఐపీఎస్ అధికారి రవీంద్రనాథ్, ఆర్. ఎం.సి.ఈఎన్‌టి డిపార్ట్మెంట్ ఫార్మర్ హెచ్.వో.డి. ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వి.రమణ, సజ్జా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ సజ్జా రవీంద్ర బాబు తదితరులు ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ అవంతి మాట్లాడుతూ,బాపట్ల జిల్లాలో మొట్టమొదటిసారిగా, చీరాలలోని లైఫ్ హాస్పిటల్‌లో, స్మార్ట్ ఐ.సి.యు.ప్రారంభించటం ఆనందంగా ఉందని, అత్యవసర క్లిష్టపరిస్థితుల్లోనూ, మెరుగైన వైద్యసేవలు అందించడం దీని ప్రత్యేకత అని అన్నారు.కృత్రిమ మేధస్సు గల, అత్యంత సునిశితమైన కెమెరాల పర్యవేక్షణలో, ఐసీయూ నందు ప్రత్యక్ష వైద్యులతో పాటు, పరోక్షం గా హెచ్.డి.కెమెరాల ద్వారా, 24 గంటలు వైద్యనిపుణులచే పర్యవేక్షించడమే కాకుండా, ఎప్పటికప్పుడు అత్యవసర సూచనలు, సలహాలు అం దించడం జరుగుతుందన్నారు. స్మార్ట్ ఐ.సి.యు.లో ఉన్నప్పుడు ఏ సమయంలోనైనా, ఏ ఇబ్బంది వచ్చినా, క్షణాల్లో వైద్యనిపుణులు స్పందిస్తార ని, ఐసీయూలో పేషెంట్ ని, సంబంధిత డాక్టర్ తమఇంటి వద్దనుంచి కూడా, 24 గంటలు పర్యవేక్షించగలుగుతారని, ఐసీయూలో ఉంటే 24 గంటలు డాక్టర్ సంరక్షణలో ఉన్నట్లేనని స్పష్టం చేశారు. షుగరు, బిపి, గుండె నొప్పి, పక్షవాతం, ఆయాసం, నెమ్ము, గ్యాస్ సమస్యలు, అన్ని రకాల విషజ్వరాలు, పాముకాటు, పాయిజన్ కేసులు, చెవి, ముక్కు, గొంతు, ఎలర్జీలు, యాక్సిడెంట్, ట్రామా తదితర అన్నిరకాల వ్యాధులకు, అత్యాధునిక పద్ధతులలో అనుభవజ్ఞులైన వైద్యులచే, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా, చికిత్స అందచేయబడుతుందని, చీరాల, పరిసర ప్రాంత ప్రజలు, లైఫ్ హాస్పిటల్ వైద్యసేవలను వినియోగించుకోవాలని కోరారు.ఇండియన్ క్రికెటర్ అంబటి రాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేయడంతో, క్రికెట్ అభిమానుల సందడి నెలకొంది. అంబటి రాయుడుతో ఫోటోలు దిగేందుకు,సెల్ఫీలు దిగేందుకు, ఆటో గ్రాఫ్ తీసుకు నేందుకు, క్రికెట్ అభిమానులు ఎగబడటంతో, హాస్పిటల్ కిక్కిరిసిపోయింది.కార్యక్రమంలో ఇండియన్ క్రికెటర్ అంబటి రాయుడుతో పాటు, చెన్నై విజిలెన్స్‌ఎస్పీ బండి గంగాధర్, ఐ.ఆర్.టి.ఎస్.అధికారి ఎన్.హరికుమార్, ఐపీఎస్ అధికారి రవీంద్రనాథ్, ఆర్.ఎం.సి.ఈఎన్‌టి డిపార్ట్మెం ట్ ఫార్మర్ హెచ్.వో.డి.ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వి.రమణ, సజ్జా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ సజ్జా రవీంద్రబాబు, చీరాల ఐఎంఏ ప్రతి నిధులు డాక్టర్ పెద్ది శ్రీదేవి, డాక్టర్ పేట.శ్రీకాంత్, ఫ్రైడ్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత అశోక్‌బాబు, వైద్య, ఇతర రంగాల ప్రముఖులు, బాప ట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమసంఘ ప్రతినిధులు, లైఫ్‌హాస్పిటల్ యాజమాన్య ప్రతినిధులు, వైద్యబృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు ఎన్నికల ముందు చెప్పే, బూటకపు మాటలు, నేతి బీరకాయలో నెయ్యి ఉన్న చందమే.




ప్రజా పాలన .. బద్వేల్ ప్రతినిధి: ఆదివారం ఉదయం 10గంటలకు బద్వేలు సిపిఎం పట్టణ కమిటీ కార్యాలయం, స్థానిక సుందరయ్య భవనం నందు ముడియం చిన్ని అధ్యక్షతన "రాజకీయ విజ్ఞాన శిక్షణా తరగతులు" జరిగాయి. ఈ శిక్షణా కార్యక్రమన్ని ఉద్దేశించి ... భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేడు దేశంలో, రాష్ట్రంలో ఎన్నికల ఆలోచనలు ప్రజల్లో కదులుతున్నాయని, మెల్లమెల్లగా ప్రజా తుఫాన్ వేడెక్కుతోందని తెలిపారు. పాము తన పాత చర్మం వదిలి కొత్త చర్మం పొందినట్లుగా, రాష్ట్రంలోని వైసిపి, టిడిపి ప్రజాప్రతినిధులు బిజెపి వైపు చూస్తున్నారని. బిజెపితో స్నేహం చేస్తే వైసీపీ, టిడిపి లు కాలగర్భంలో కలిసిపోతాయని, పాలన దక్షిత, సామర్థ్యం లేని ప్రాంతీయ పార్టీలు ఢిల్లీ బిజెపి ముందు పిల్లుల్లా నిలుచున్నాయని. 2024 ఎన్నికల్లో ప్రభుత్వాలను మార్పు చేసే సమయం ప్రజలకు వచ్చిందని. పాలక ప్రభుత్వాలలో వ్యక్తిగత స్వార్థపరులు సంఖ్య పెద్ద సంఖ్యలో పెరుగుతోందని. ఎంపీలు, ఎమ్మెల్యేల జీతభత్యాలు పెంచుకుంటున్నారని, క్రిమినల్స్ ను ప్రోత్సహిస్తున్నారని, పాలకుల ప్రజల మధ్య సంబంధాలు దూరం నానాటికి పెరుగుతుందని, పిత్రార్జితమైన ప్రజల భూములను కూడా క్రిమినల్స్ కబ్జాలకు వైసిపి వంత పాడుతోందని, క్రిమినల్స్ చర్యలను పోలీసులు కళ్ళు అప్పగించి చూస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు లేవనారు.ప్రజల్లో రాజకీయ సామూహిక సామర్థ్య, చైతన్య పెంచే బాధ్యత కమ్యూనిస్టులదే అన్నారు. బ్యాంకుల్లో ఖాతాలు లేని ప్రజలు నేటికీ దేశంలో 70% ఉన్నారని. నేటికీ మలమూత్రాలు ఎత్తే పేదలు ఉండడం పాలకులకు సిగ్గుచేటే అన్నారు. బాల కార్మికులు నేటికీ ఉన్నారు. శాశ్వత అభివృద్ధికి వైసీపీ ప్రణాళిక చుక్కెదురే అన్నారు. బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధికి వచ్చిన 130 కోట్ల ప్రజాధనం ఎక్కువ శాతం పేదలు నివసించే ఏరియాలలో ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కె.శ్రీను, కార్యదర్శివర్గ సభ్యులు బాబు, పట్టణ కమిటీ సభ్యులు రాజు, మోక్షమ్మ, అనంతమ్మ, శాఖా కార్యదర్శులు కైరున్ బీ, బాబయ్య, బాలయ్య, సుబ్బరాయుడు, శివ, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు మస్తాన్ షరీఫ్, నాగార్జున, ఆంజనేయులు ,సురేంద్ర, పార్టీ కార్యకర్తలు గౌతమి, రామలక్ష్మమ్మ, మస్తాన్ బీ, రత్తమ్మ,మాధవి, ఫాతిమా, నాగమ్మ, సుబ్బరాయుడు, శివకృష్ణ, కొండయ్య, హరి, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా ప్రముఖ సీనియర్ న్యాయవాది హేమంత్ కుమార్ జన్మదిన వేడుకలు




చీరాల, నవంబర్ 05, ప్రజాపాలన : చదువుకునేందుకు ఎందరో విద్యార్థినీ, విద్యార్థులకు, చేయూతనందించటమే కాకుండా, రోటరీ ద్వారా ను, వ్యక్తిగతంగాను, పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే, సామాజిక సేవాతత్పరత కలిగిన, ప్రముఖ సీనియర్‌న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ జన్మదిన వేడుకలు అత్యంత నిరాడంబరంగా జరిగాయి.రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, చీరాల రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ పుట్టినరోజు ని పురస్కరించుకొని, ప్రసాద్ నగర్, దొబేరా బాలికల వసతి గృహంనందు, విద్యార్థినుల మధ్య, పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా హేమంత్ కుమార్ రూ.10వేల విలువైన బ్రష్‌లు, పేస్టులు, టంగ్ క్లీనర్స్, స్నానపు సబ్బులు, బట్టల సోప్స్, కొబ్బరి నూనె డబ్బాలు, దువ్వెనలు, షాంపో ప్యాకెట్లు, బిస్కెట్ ప్యా కెట్స్ తదితర నిత్యావసరాలను బాలికలకు అందజేశారు.బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని, తన వంతు సహాయ సహకారాలు, ఎ ల్లవేళలా వుంటాయని, హేమంత్ కుమార్ విద్యార్థినిలకు భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు మామిడాల శ్రీని వాసరావు, కోశాధికారి పోలుదాసురామకృష్ణ, ప్రముఖ సీనియర్‌న్యాయవాది బి. హేమంత్ కుమార్,అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్,డా.బాబూ రావు, జి.వై.ప్రసాద్, వలివేటి మురళీకృష్ణ, కరణం శ్రీనివాసబాబు, రాజన్, యం.వి.రామారావు, శంకరరెడ్డి, రఘుకుమార్, ప్రతాప్, సురేష్, రోటరీ సభ్యులు, వార్డెన్ మల్లేశ్వరి, బాలికలు పాల్గొన్నారు.

# జీవవైవిధ్య నర్సరీ నిర్వహణ తీరు అమోఘం: నర్సరీ,వర్మీకంపోస్టులను సందర్శించిన అధికారులు



వేటపాలెం, నవంబర్ 05, ప్రజాపాలన : జీవవైవిధ్య నర్సరీ నిర్వహణ తీరు అమోఘమని, నిర్వాహకులు ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డిని, పలువురు అధికారులు అభినందించారు.వేటపాలెం మండలం, అక్కాయిపాలెం పంచాయతీ పరిధిలోని,లక్ష్మీపురంలో ప్రొటెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో,గుంటూరు జీవవైవిధ్య మండలి సౌజన్యంతో, నిర్వహిస్తున్న జీవవైవిధ్య నర్సరీని, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ(ఎన్ఐడి ఎం)జాయింట్ డైరెక్టర్ పి.ఎస్.రెడ్డి, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ హెచ్ఆర్ మేనేజర్ ఎం.సుహాసిని రెడ్డి, బాపట్ల ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డిఎఫ్ఓ అరుణ తదితర అధికారులు సందర్శించారు.ఈ సందర్భంగా ఎన్.ఐ.డి.ఎం.జాయింట్ డైరెక్టర్ పి.ఎస్.రెడ్డి మాట్లా డుతూ, విపత్తుల సమయంలో, భూసారాన్ని కాపాడటంలో, నేల కోతను అరికట్టడంలో, చెట్లు ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. డిఎఫ్ఓ అరుణ మాట్లాడుతూ, కాలుష్యాలను నియంత్రించడంలో, మారేడు మొక్క అతి ప్రధానమైనదని, ఆసక్తి కలిగినవారికి, మొక్కలను ఉచితంగా అందజేస్తామని తెలియజేశారు.కార్యక్రమంలో డిఆర్ఓ చినపాపయ్య, ప్రొటెక్ట్ సంస్థ సిబ్బంది నాగూరా,మయూరి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి సేవ

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్

## ఏలూరి కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

## శిబిరానికి 523మంది హాజరు

## 324మంది శస్త్ర చికిత్సలకు రిఫర్



పర్చూరు, నవంబర్ 05, ప్రజాపాలన : రాజకీయాలకతీతంగా, ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో, నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు అన్నారు. పర్చూరులోని వై.ఆర్.హైస్కూల్లో, ఏలూరి చారిట బుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో, ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సేవలందించడంలో, ఎమ్మెల్యే ఏలూరికి సాటి లేరన్నారు. ప్రజారోగ్యం పట్ల ఒక బాధ్యతగా, నిరంతరం కంటి వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, ప్రజల అభిమానాన్ని ఎమ్మెల్యే ఏలూరి చూరగొన్నారన్నారు. మచ్చలేని నాయకుడిగా, సేవే పరమా వధిగా, ప్రతి ఇంటికి బిడ్డగా నిలిచారన్నారు. 15 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ, లక్ష మందికి కంటి వైద్యం అందించడమే లక్ష్యంగా, ప్రతిన బూని సేవ చేయడం, పర్చూరు ప్రజలకు ఒక వరం అన్నారు. అంధత్వ నివారణే లక్ష్యంగా, ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తం గా, ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ, అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా, మోకాళ్ళ ఆపరేషన్లు, కంటి వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, అందరి మన్ననలు పొందుతున్నారని గుర్తు చేశారు.ఈ వైద్య శిబిరానికి 523 మంది హాజరు కాగా, 324 మందిని శస్త్ర చికిత్సకు, వైద్యులు రిఫర్ చేశారు. తొలుత క్యాంపుకు వచ్చిన వారికి, రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. పురుషులకు, మహిళలకు, వేరువేరుగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్ర హానికి, స్వర్గీయ ఏలూరి నాగేశ్వరరావు చిత్ర పటానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పర్చూరు మండల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, కొరటాల సురేష్, పర్చూరు నగర అధ్యక్షులు అగ్నిగుండాల వెంకటకృష్ణ, నాగులపాలెం సర్పంచ్ దాసి సుధారాణి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మానం హరిబాబు, కామేపల్లి హరిబాబు, కొల్లా శివరాం ప్రసాద్, తంగెళ్ల మల్లికా ర్జున్, కొండ్రగుంట శివ, కాపు రవిచంద్ర, మక్కెన శేఖర్‌బాబు, దేవతోటి నాగరాజు, కిరణ్, కొల్లా శ్రీనివాసరావు, కృష్ణ, రాజా, హుస్సేన్, రా ముడు, శ్రీధర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.
















# వసతి లేని గృహాలు

**రామకుప్పంలోని గిరిజన బాలుర గురుకుల విద్యాలయంలో తలుపులు లేని మరుగుదొడ్లు**

**పగలు చదువుకున్న గదిలోనే రాత్రి నిద్ర**

**స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్వహణ లేక ఇబ్బందులు**

**మూలకు చేరిన మినరల్ వాటర్ ప్లాంట్లు**



రొంపిచెర్ల :జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో ప్రీమెట్రిక్ కింద 26 బాలుర, 15 బాలికల హాస్టల్స్ ఉన్నాయి. పోస్టు మెట్రిక్ విభాగంలో 7 బాలుర, 9 బాలికలు హాస్టళ్లు ఉన్నాయి. మొత్తం 3500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ శాఖ పరిధిలో 7 రెసిడెన్షియల్ స్కూల్స్, రెండు కాలేజీలు ఉన్నాయి. ఇక్కడ 4500 మంది పిల్లలున్నారు. బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు 38 ఉండగా, 2750 మంది చదువుకుంటున్నారు. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు 7 ఉండగా, 870 మంది ఉన్నారు.రామకుప్పంలోని గిరిజన బాలుర గురుకుల విద్యాలయంలో 170 మంది విద్యార్థులున్నారు. రెగ్యులర్‌గా ముగ్గురు, డిప్యుటేషన్‌పై మరో ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. దీంతో బోధన సరిగా ఉండటం లేదు. ఇక్కడ ఆర్వో ప్లాంటు కొన్ని నెలలుగా పనిచేయడం లేదు. రెండేళ్ల కిందట నాడు-నేడు పథకం కింద మరమ్మతు పనులు చేపట్టినా, స్నానపు గదులకు కొత్త తలుపులు బిగించలేదు. తాత్కాలిక పారిశుధ్య కార్మికుడికి జీతం ఇవ్వలేదని రెండు నెలల కిందట మానేశాడు.రొంపిచెర్లలో బీసీ బాలుర వసతిగృహంలో 93 మంది విద్యార్థులున్నారు. ఇక్కడ గతేడాది ప్రహరీ పడిపోయింది. ఇంతవరకు దాని నిర్మాణం చేపట్టలేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.సదుంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో పర్యవేక్షణ కొరవడింది. ఇక్కడ తోటి విద్యార్థి కొట్టడంతో అనారోగ్యానికి గురై మరో విద్యార్థి అన్నం తినకుండా హాస్టల్‌లోనే పడుకున్నాడు. బాధిత విద్యార్థిని పట్టించుకునే సిబ్బంది కూడా లేరు.పుంగనూరులోని బీసీ బాలుర వసతి గృహంలో విద్యుత్తు స్విచ్ బోర్డులు మరమ్మతులకు గురి కావడంతో వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. కిటికీలకు మెష్ లేకపోవడంతో దోమల బెడద అధికంగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. అలాగే ఇక్కడి గిరిజన రెసిడెన్షియల్ స్కూల్‌లో పరిశుభ్రత లోపించడంతోపాటు ఆహారంలో నాణ్యత లేదు.బంగారుపాళ్యం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో గదుల కొరత కారణంగా పగలు చదువుకునే గదుల్లోనే రాత్రిళ్లు పడుకుంటున్నారు. పైకప్పు పెచ్చులు ఊడుతుండడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. స్నానపు గదులు పాచిపట్టిపోయి స్నానం చేసేందుకు అనుకూలంగా లేవు. బాత్రూములకు డోర్లు కూడా లేవు. విద్యా సంవత్సరం ముగుస్తున్నా ఇక్కడ మ్యాథ్స్ టీచర్ లేరు. మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురై రెండేళ్లు అవుతున్నా పట్టించుకునేవారు లేరు. శ్రీరంగరాజపురంమండలంలోని 49కొత్తపల్లిమిట్ట ఎస్సీ బాలుర వసతి గృహ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్వహణ లేక వాడుకలో లేవు.

# అడ్డంకులను అధిగమించిన సోషల్ మీడియా

ఢిల్లీ: అత్యంత త్వరితగతిన ప్రజల మధ్య అనుసంధానానికి సోషల్ మీడియా సాధనం అయింది. దీనితో వయస్సు, జాతీయత వంటి అడ్డంకులు తొలిగిపడుతున్నాయి. ఇదే క్రమంలో ఈ కమ్యూనికేషన్ టూల్స్ వల్ల మనిషిలో విపరీతమైన వికృత చేష్టలకు కూడా వీలేర్పడుతోంది. ఆన్‌లైన్ దూషణలు, ట్రోలింగ్స్ వంటి పరిణామాలు ఇబ్బందికరంగా మారాయని చంద్రచూడ్ తెలిపారు. ఇదే దశలో ఇప్పుడు ముందుకువస్తున్న ఎఐతో పరిస్థితి మరింత డోలాయమానం అవుతోంది. దీనితో మరింతగా దుర్వినియోగానికి, బెదిరింపులకు చివరికి వ్యక్తులను టార్గెట్ చేసుకుని హింసించేందుకు వీలేర్పడుతుంది. ఇటువంటి ప్రక్రియలతో సాగించే చేష్టల అడ్డుకట్ట కూడా ఇప్పుడు మన ముందున్న సవాలు అవుతోందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఇది రాబోయే తరానికి ముందుండే లక్షం అవుతుందన్నారు. ఇప్పుడు ఉన్నత విద్య పట్టాలు పుచ్చుకుని సమాజంలోకి వెళ్లే యువతకు తాను రెండు ప్రశ్నలు వేస్తున్నానని, వీటిని మీరు తరచితరచి చూసుకుంటారని ఆశిస్తున్నానని , ఇందులో ఒక్కటి మన ముందుకు వచ్చిన టెక్నాలజీ వల్ల ఎటువంటి ఫలితం కలుగుతోంది? రెండోది ఈ టెక్నాలజీతో మనకు ఏ విధమైన సౌలభ్యం ఏర్పడుతోందని చెప్పిన సిజెఐ విలువ అంటే తన దృష్టిలో యువత ఆలోచనలు, సృజనాత్మకతలు, వారి సాంకేతిక విజయాలు ఎంత డబ్బు గడిస్తాయనేది కాదని తెలిపారు. మన సాంకేతిక సృష్టితో మన సిద్ధాంతపరమైన విలువలు ఏ రీతిలో బలోపేతం అవుతున్నాయనేదే కీలకం అన్నారు. ప్రతిష్టాత్మక ఐఐటి మద్రాసు 60 ఏండ్ల స్నాతకోత్సవంలో మొత్తం 2571 మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పట్టాలు పొందారు. ఐఐటి మద్రాసు పాలక మండలి అధ్యక్షులు పవన్ గోయెంక మాట్లాడుతూ సంస్థ తరఫున పరిశోధనలకు ఇప్పుడు రూ వేయి కోట్ల వరకూ వెచ్చిస్తున్నట్లు తెలిపారు.

## భద్రతా పనుల కారణంగా పలు రైళ్లు రద్దు..



అమరావతి, : విజయవాడ డివిజన్‌లో వారం రోజులపాటు పలు రైళ్లు రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల కారణంగా పలు రైళ్ల రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేయడంతోపాటు కొన్నింటిని దారి మళ్లింపు చేసినట్లు పేర్కొంది. నవంబరు 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు గుంటూరు - విశాఖ (రైలు నెం.17239) సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను రైల్వే అధికారులు రద్దు చేశారు.రాజమండ్రి - విశాఖ (రైలు నెం.07466) మెమూ, విశాఖ - రాజమండ్రి (రైలు నెం.07467) మెమూ రద్దయ్యాయి. అదేవిధంగా ఈనెల 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకు విశాఖ - గుంటూరు (రైలు నెం.17240) సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను కూడా రద్దు చేసినట్లు- రైల్వే అధికారులు ప్రకటించారు.అలాగే కాకినాడ పోర్టు - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (17267), విశాఖపట్నం - కాకినాడ పోర్టు ఎక్స్‌ప్రెస్ (17268), రత్నాచల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12717,12718) - విజయవాడ, విశాఖపట్నం మధ్య, గుంటూరు - రాయగఢ్ ఎక్స్‌ప్రెస్ (17243), మచిలీపట్నం - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (17219) రైళ్ళు నవంబర్ 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు అధికారులు రద్దు చేశారు.ఇక విశాఖపట్నం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (17220), రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ (17244) రైళ్ళను నవంబర్ 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు రద్దు చేశారు.

సూరత్ - బ్రహ్మపుర స్పెషల్ రైళ్లు..

దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా రైల్వే ప్రత్యేక రైళ్ళు నడుపుతోంది. దీనిలో భాగంగా నవంబర్ 8, 15, 22, 29 తేదీల్లో ప్రయాణీకుల సౌకర్యార్థం సూరత్ - బ్రహ్మపుర (09069) ప్రత్యేక రైలును అందుబాటులోకి తీసుకువచ్చారు. అలాగే ఇదే రైలు డిసెంబరు 6, 13, 20, 27 తేదీల్లో మధ్యాహ్నం 2.20 గంటలకు సూరత్‌లో బయలుదేరి మరుసటి రోజు రాత్రి 8.10 గంటలకు దువ్వాడకు చేరుకుంటుంది. అదే రోజు రాత్రి 8.58 గంటలకు పెందుర్తికి చేరుకుంటుంది. అలాగే నవంబర్ 10, 17, 24 తేదీల్లో, డిసెంబరు 1, 8, 15, 22, 29 తేదీల్లో తిరుగు బ్రహ్మపుర - సూరత్ (09070) ప్రత్యేక రైలు తెల్లవారుజామున ఉదయం 3.30 గంటలకు బ్రహ్మపురలో బయలుదేరి ఉదయం 7.10 గంటలకు పెందుర్తికి, ఆ తర్వాత 8.20 గంటలకు దువ్వాడకు చేరుకుంటు-ందని, ఈ మేరకు ప్రయాణికులు ప్రత్యేక రైళ్ల సదుపాయాలను వినియోగించుకోవల్సిందిగా సూచించారు.

# ఓట్లు.. పొరబాట్లు.. రెండుచోట్లా నమోదు

**ఫారం 7 దరఖాస్తులు ఇచ్చినా అంతే సంగతి**

**అరకొరగానే మృతులవి తొలగింపు**

**టెక్కలి, పాతపట్నంలో ఓట్లు తగ్గుదల**

**బోగస్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపని బీఎల్‌వోలు**



శ్రీకాకుళం: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు రంగం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఇటీవల ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. ఈ జాబితాలో అనేక పొరబాట్లు కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల మృతుల ఓట్లను తొలగించలేదు. మరికొన్నిచోట్ల కొందరు రెండేసి ప్రాంతాల్లో ఓటుహక్కు కలిగి ఉన్నారు. ఇటువంటి ఓటర్లు ఫారం-7 దరఖాస్తు చేసినా.. ఏదో ఒకచోట వారి ఓటుహక్కును తొలగించక పోవడం వంటి ఘటనలు బయటపడ్డాయి. ఇటువంటివి నరసన్నపేట, గార మండలాల్లో అధికంగా కనిపిస్తున్నాయి. బీఎల్‌వోలు పూర్తిస్థాయిలో పరిశీలించడం లేదనే ఆరోపణలున్నాయి. బోగస్ ఓట్లను తొలగించడంలో దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తాయి. మరణించినవారి కుటుంబ సభ్యులు దరఖాస్తులు ఇస్తేనే మృతుల ఓట్లు తొలగిస్తామని అధికారులు చెబుతున్నారని ఓటర్లు పేర్కొంటున్నారు. అలాగే ఈ ఏడాది జనవరిలో విడుదల చేసిన ఓటర్ల జాబితాకు.. ఇటీవల ప్రకటించిన ముసాయిదా జాబితా పరిశీలిస్తే జిల్లాలో ఓటర్ల సంఖ్య పెరిగినా.. రెండు నియోజకవర్గాల్లో మాత్రం భారీగా తగ్గిపోవడం చర్చనీయాంశమవుతోంది.

ఉదాహరణలెన్నో..

సరుబుజ్జి మండలం నందికొండ గ్రామానికి చెందిన ఇల్లాకుల శ్రీరాములు నాలుగేళ్ల కిందట మృతి చెందాడు. ఇప్పటికీ ఆయన ఓటును జాబితాలో తొలగించలేదు. ఆమదాలవలస నియోజకవర్గం నందికొండలో బొడ్డేపల్లి సత్యం మరణించి ఎనిమిదేళ్లు కావస్తోంది. ఇంకా ఆయన ఓటు తొలగించలేదు.సరుబుజ్జి మండలం షలంత్రి గ్రామంలో కాగితాపల్లి రమణమ్మ, గాలాల సరస్వతమ్మ కొన్నేళ్ల కిందట మృతి చెందారు. వీళ్ల ఓట్లు ఇంకా పదిలంగానే ఉన్నాయి.నరసన్నపేట నియోజక వర్గంలో బోటు లక్ష్మి అనే మహిళకు మాకివలస బూత్ నంబర్ 149లోనూ, నరసన్నపేటలో బూత్ నంబర్ 121లో ఓటు హక్కు ఉంది.నరసన్నపేట మండలం జమ్ము గ్రామానికి చెందిన వెంెండ జయరాం, మాధవికి జమ్ముతో పాటు నరసన్నపేటలోనూ ఓటు హక్కు ఉంది.నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన కర్రి చంద్రకళ, కర్రి లక్ష్మణరావుకు నరసన్నపేట మండలం గోపాల పెంటలోనూ, గార మండలం పోస్టర్లపాడులోనూ ఓటు హక్కు ఉంది. ఒకచోట ఓటు హక్కు తొలగించాలని ఫారం-7 దరఖాస్తు సమర్పించినా రెండుచోట్లా వీరికి ఓటు హక్కులు ఉన్నాయి. నరసన్నపేటకు చెందిన ఎలువు నీలమ్మ కొన్నేళ్ల కిందట మృతి చెందగా.. ఇప్పటివరకూ ఆమె ఓటును తొలగించలేదు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

ఆ రెండుచోట్లా తగ్గిన ఓటర్లు

జిల్లాలో ఈ ఏడాది జనవరి 5వ తేదీ నాటికి 18,26,018 మంది ఓటర్లు ఉన్నారు. ఇటీవల ప్రకటించిన ముసాయిదా జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య 18,27,142కి చేరింది. దీనిని బట్టి జిల్లాలో 1,124 మంది ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఈ ఏడాది జనవరిలో జాబితాను.. ప్రస్తుత ముసాయిదాతో పోల్చితే టెక్కలి నియోజకవర్గంలో 2,635 మంది ఓటర్లు, పాతపట్నం నియోజకవర్గంలో 4,050 మంది ఓటర్లు, ఆమదాలవలస నియోజకవర్గంలో 164 మంది ఓటర్ల సంఖ్య తగ్గింది. టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల్లో తొలగించిన ఓట్లలో ప్రతిపక్షానికి చెందిన సానుభూతిపరుల ఓటర్లు ఉన్నారనే ప్రచారం సాగుతోంది. గ్రామస్థాయిలో సైతం ఓటర్ల జాబితాలో తేడాలను గుర్తించే పనిలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు నిమగ్నమయ్యారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన నూరు శాతం జరిగితే.. ఎన్నికలు సక్రమంగా నిర్వహించి.. సమర్థులకు పట్టం కట్టేందుకు అవకాశముంటుంది. వచ్చే ఏడాది జనవరి 5న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు. ఇప్పటికైనా అధికారులు లోపాలను సరిదిద్ది.. బోగస్ ఓట్లను తొలగించి.. స్పష్టమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లావాసులు కోరుతున్నారు.

## పీజీసెట్ తుది విడత కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల.. 16న సీట్ల కేటాయింపు



అమరావతి,: ఏపీలో ఉన్న యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఏపీ పీజీసెట్-2023 తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ నోటిఫికేషన్‌ను ఏపీ ఉన్నత విద్యా మండలి ప్రకటన విడుదల చేసింది. కౌన్సెలింగ్‌కు సంబంధించిన పూర్తిస్థాయి నోటిఫికేషన్ ఇవ్వాల్టి (ఆదివారం) నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. పీజీసెట్ తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది.పరీక్షలో అర్హత సాధించిన వారు నవంబరు 6 నుంచి 8 వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం నిర్ణీత ఫీజు చెల్లించి, రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.700, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులకు రూ.500గా ఫీజు చెల్లించాలి. ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, కౌన్సెలింగ్ ఆప్షన్ల నమోదు వంటి ప్రక్రియలకు కౌన్సెలింగ్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్‌సైట్‌లోకి వెళ్లి, హాల్‌టిక్కెట్, పుట్టినతేదీ వివరాల ఆధారంగా లాగిన్ అవ్వాల్సి ఉంటుంది.ఫీజు డెబిట్, క్రెడిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించవచ్చు. అనంతరం విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. పీజీసెట్ 2023లో అర్హత సాధించిన అభ్యర్థులకు మొదటి విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి తుది విడత నోటిఫికేషన్‌ను ఉన్నతవిద్యామండలి తాజాగా విడుదల చేసింది ఏపీ పీజీసెట్ ద్వారా రాష్ట్రంలో ఉన్న 17 యూనివర్సిటీలు, వాటి అనుబంధ పీజీ కాలేజీల్లో 145కి పైగా పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.పీజీసెట్ మూడు కేటగిరీల వారీగా నిర్వహించారు. కేటగిరీ-1లో ఆర్ట్స్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్, కేటగిరీ-2లో కామర్స్ అండ్ ఎడ్యుకేషన్, కేటగిరీ-3లో సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి పరీక్ష నిర్వహించారు. యూనివర్సిటీ వారీగా అందుబాటులో ఉన్న సీట్లలో 85 శాతం సీట్లు స్థానిక విద్యార్థులకు కేటాయిస్తున్నారు.

రేపటినుంచి వెబ్ కౌన్సెలింగ్

రేపటినుంచి 8వ తేదీ వరకు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. 7 నుంచి 10వ తేదీ వరకు ధృవీకరణ పత్రాలను పరిశీలిస్తారు. 13 నుంచి 15వ తేదీ వరకు వెబ్ ఆప్షన్‌లను నమోదు చేసుకోవాలి. 16వ తేదీన ఆప్షన్‌లను మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తారు. 18 వ తేదీ సాయంత్రం 6 తరువాత సీట్లను కేటాయిస్తారు. 20 నుంచి 23వ తేదీ లోగా అభ్యర్థులు కేటాయించిన కళాశాలలో హాజరుకావాల్సి ఉంది.

కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు..

పీజీసెట్ హాల్‌టికెట్, పీజీసెట్ ర్యాంకు కార్డు, బదిలీ ధ్రువీకరణ పత్రం (టీసీ), డిగ్రీ మార్కుల మెమో, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్, టెన్త్ మార్కుల మెమో, ఇంటర్ మార్కుల మెమో, డిప్లొమా మార్కుల మెమో, స్టడీ సర్టిఫికేట్స్, రెసిడెన్స్ సర్టిఫికేట్,ఆదాయ ధ్రువపత్రం (ఇన్‌కమ్ సర్టిఫికేట్), క్యాస్ట్ సర్టిఫికేట్, ఎకనామికల్లీ వీకర్ సెక్షన్ (ఈడబ్ల్యూఎస్) సర్టిఫి కెట్, లోకల్ స్టేటస్ సర్టిఫికెట్ వంటి ధ్రువీకరణ పత్రాలు అవసరమవుతాయి.

## మాకూ ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వండి: ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ డిమాండ్



ఎన్టీఆర్ : బ్యూరోరాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల పైగా ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులను అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డివి సత్యనారాయణ, కె శ్రీహరి రావులు విమర్శించారు. అధికారం కోసం కార్మికుల ఓట్లను మాయమాటలు చెప్పి వేయించుకుంటున్నారటప్ప అధికారంలోకి వచ్చినాక పట్టించుకున్న దాఖలాలు ఎక్కడా లేవన్నారు.విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాల ఆడిచర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాల నుండి సుమారు మూడు వేలకు పైగా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ తరలివచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డివి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి శ్రీ హరి రావులు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 5 లక్షల మంది ప్రైవేట్ ఎలక్ట్రికల్స్ వర్కర్స్ ఉన్నారని తమ సంక్షేమాన్ని ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులకు ప్రతి మండలానికి ఒక సర్వీస్ సెంటర్ ని ఏర్పాటు చేసి వారికి వృత్తి ఉపాధి కల్పించాలని కోరారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పనిముట్లకు రెండు లక్షల సబ్సిడీతో కూడిన రుణ సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. .ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రైవేట్ ఎలక్ట్రికల్ కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం అందజేయాలని, ఈఎస్ఐ హాస్పటల్లో వైద్య సదుపాయాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులు ప్రతి ఏడాది జనవరి 27వ తేదీన ఎలక్ట్రికల్ డే ని జరుపుకుంటామని, ప్రభుత్వం కూడా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ పండుగగా నిర్వహించాలని వారు సూచించారు. కార్మికుల భవిష్యత్తు దృష్ట్యా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుంచి అందజేసే సంక్షేమ పథకాలు నాలుగు సంవత్సరాలుగా కార్మిక శాఖ నిలిపివేసిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ పథకాలు ఎలక్ట్రికల్ కార్మికులకు అందించాలని కోరారు.తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 2018 వ సంవత్సరంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సమగ్ర సంక్షేమ సర్వే చైతన్య యాత్ర చేశామని ఆ యాత్ర ముగింపు సందర్భంలో ప్రజాప్రతినిధులు అధికారులకు తమ సమస్యలను తెలియజేశామని, అయినా ఇంతవరకు, ప్రభుత్వాలు తమ సమస్యలను పరిష్కరించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రైవేట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రైవేట్ కార్మికులకు హామీ ఇచ్చారు.

## వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన 25కు టుం బాలు .. కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి ప ట్టణ పరిధిలో అనాసాగరంలో వైసీపీకి చెందిన 25 కు టుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వ చ్చారు వీరికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కా ర్యాలయంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానం ప లికారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఆంధ్ర రా ష్ట్రంలో దళితుల జీవనం అగమ్యగోచరంగా ఉంది. దళితుల ఓటు బ్యాంకుతో అధికారం చేపట్టిన జగన్ రెడ్డి అధికారం చేపట్టగానే 27 సంక్షేమ పథకాలను ర ద్దు చేశాడన్నారు నియోజకవర్గంలో ఎన్నడూ లేనివి ధంగా దళిత యువకుడు శ్యామ్ కుమార్ పై జరిగిన దాడితో నియోజకవర్గమంతా విస్తు పోయిందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదని వై సీపీ పార్టీకి వికర్షితులై అనాసాగరం గ్రామానికి చెందిన 25 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలోకి రావడం నిజంగా శుభసూచకంఅన్నారు

## దళితుడైన శ్యామ్ కుమార్ కు న్యాయం జరగకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం



ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ :దళితుడైన శ్యామ్ కుమార్ కు న్యాయం జరగకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం దళిత సంఘాల ఐక్యవేదిక సిపిఎం పార్టీ నాయకుల డిమాండ్ ఆదివారం నాడు బద్వేల్ పట్టణంలో దళిత ప్రజా సంఘాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విలేకరు సమాజంలో వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా కంచిమర్ల గ్రామం వద్ద శ్యామ్ కుమార్ ను అక్రమంగా దాడి చేయడం హేయమైన చర్య అని వారు ఖండించారు రాష్ట్రంలో దళితులపైనే టార్గెట్ చేసి దాడి చేయడం కించపరచడం అత్యాచారాలు చేయడం ప్రభుత్వాలకు పడిపాటయిందని ఈ విషయంలో చట్టాలు చుట్టాల మాదిరిగా ఉన్నాయి గాని దళితులపై దాడి చేసిన వారిని శిక్షించడంలో ఎందుకు ఉపేక్షిస్తున్నారో అర్థం కావడం లేదని ఈ విధంగా జరుగుతూ పోతే రాష్ట్రంలో దళితులు ఎదురు తిరిగి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమం చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ఇప్పటికైనా శ్యామ్ కుమార్ కు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపా టి పిచ్చయ్య సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు ఆకా చంద్రశేఖర్ దళిత సీనియర్ నాయకుడు ప్రసాద్ దళిత నాయకులు గురయ్యా శ్రీనివాసులు పిచ్చి రామయ్య రమేష్ మైనారిటీ నాయకులు రంతుల్లా ఉదయగిరి గౌస్ తదితరు పాల్గొన్నారు

## దళిత ద్రోహి జగన్

**జగ్గంపేటలో దళితులపై దాడులను ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం నిరసన**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 5: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళితులపై చేస్తున్న దాడులను ఖండిస్తూ జగ్గంపేట మండల ఎస్సీ సెల్ సాంబత్తుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగున్నర సంవత్సరాల పరిపాలన కాలంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని దళితులను హత్యలు చేయడం దళిత మహిళలపై అత్యాచారాలు, శిరోమండనాలు చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కిరాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని రేపు రాబోయే ఎన్నికల్లో దళితులందరూ ఐక్యంగా వైఎస్సార్సీపీని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మల కిషోర్, కందరాడ చంద్ర రావు కడితి వెంకటరత్నం, బత్తుల కాటన్ స్వామి, పెందుర్తి ఆసియా, జుత్తుకు రమణ, కొప్పుల భాగ్యరాజ్ మరల సూరిబాబు గొర్రె మచ్చులు మనోహర్, వార వినయ్, కొత్తపెల్లి మోహన్ నురుగుర్తి బాపరాజు కర్రి రాజు చింతపల్లి రాజు బోర చక్రం మధుబాబు మెల్లి వెంకన్న వినకోటి చిన్న దాస్యం త్రినాథ్ గోళ్ళ చిట్టిబాబు, మారాల వెంకటరావు సైన్యం శీను, గంధం శీను అధిక సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.

## అవగాహన లేని వారు బూత్ లపై ఇన్చార్జులుగా ఇచ్చారు

**తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు, డాక్టర్ కడియాల లలిత్.**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 5 (ప్రజా పాలన ప్రతినిధి.)అవగాహన లేనివారు బూతులపై ఇన్చార్జులుగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వ రావు డాక్టర్ కడియాల లలిత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బూత్ లను పరిశీలించారు. నరసరావుపేట లోని రెడ్డి నగర్ బీసీ వెల్ఫేర్ హాస్టల్, మున్సిపల్ బాయ్స్ హై స్కూల్, పెద్ద చెరువు, నవోదయ నగర్, ఎన్జీవో హౌమ్స్ బూతుల లో పర్యటించి డబల్ ఎంట్రీ అయినటువంటి ఓటును మరియు చనిపోయిన వారి ఓట్ల వివరాలను అడిగి తెలుసుకున్న డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు , డాక్టర్ కడియాల లలిత్ , బీసీ జరిగింది.పట్టణం లో ని 117,118,119,120,128,121, 162,163,122, 114,115,124,75, 158,147,146 లో బిఎల్ఓ లను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కడియాల మాట్లాడుతూ 147వ బూతులో డబల్ ఎంట్రీలు కనుగొనడం జరిగింది లేని ఒక ఇంటికి ఒక దొంగ ఓటును అది కూడా డబల్ ఎంట్రీ చేయడం జరిగిందని తెలిపారు.146వ బూత్ బి ఎల్ ఓ సెలవులో ఉన్నారు, బూత్ పై అవగాహన లేని వ్యక్తి ఇంచార్జ్ ఉన్నార ని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు నరసింహారావు , తెలుగు యువత నాయకులు సుధీర్ , కొండలు , కడియాల శివ మరియు వార్డ్ ప్రెసిడెంట్లు నరసరావుపేట ముఖ్య నాయకులు మరియు క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జిలతో కలిసి ఓట్లు వెరిఫికేషన్ చేయడం జరిగింది.

## బీఎల్ఏలతో కలిసి పోలింగ్ బూత్లను పరిశీలించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు

**పౌరుల ఓటు హక్కు కాపాడే బాధ్యత అందరం తీసుకోవాలి**
**జగన్ రెడ్డి ఓటు కుట్రలను,కుతంత్రాలను ఛేదిద్దామని పిలుపు**
**ప్రజాస్వామ్యంలో పౌరహక్కుల్ని కాపాడినపుడే అసలైన స్వాతంత్ర్యం**
**బీఎల్ఏలు శక్తివంచన లేకుండా పని చేయాలని సూచించిన డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి.): ఓట్ల కుమ్మక్కులతో ఎన్నికల్లో గెలిచేందుకు జగన్ రెడ్డి చేస్తున్న కుట్రలన్నింటినీ ఛేదించి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడంలో బీఎల్ఏలు అంతా కృషి చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.నరసరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీఎల్ఏలతో కలిసి పలు పోలింగ్ బూత్లను పరిశీలించారు.ప్రజాస్వామ్యంలో పౌర హక్కుల్ని కాపాడడం ద్వారా మాత్రమే ప్రజలకు అసలైన స్వాతంత్ర్యం,అసలు సిసలైన ప్రజాప్రభుత్వం ఏర్పాటవుతుందని డా.చదలవాడ పేర్కొన్నారు.జగన్ రెడ్డి ఓట్లను మేనిప్యులేట్ చేయడం ద్వారా తెలుగుదేశం పార్టీని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని,మనమంతా చిత్తశుద్ధితో పని చేసి పౌరుల ఓటు హక్కుని కాపాడుదామని తెలిపారు.తెలుగుదేశం పార్టీ సానుబూతిపరుల ఓట్లు భారీగా తొలగించినట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని డా.చదలవాడ బీఎల్ఏలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు




పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 5 (ప్రజా పాలన ప్రతినిధి.): సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి అన్నారు . ఆదివారం పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ అద్వార్యములో జిల్లా కార్యవర్గ సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు . ఏపీపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాలమేరకు ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రస్తుతం వర్షాలు లేక మన రాష్ట్రము లో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని , నాగార్జున సాగర్ అయుకట్టులో పంటల కోసం పెట్టుబడులు పెట్టి కాలవలు నీళ్ళు రాక వర్షాలు లేక బోర్లు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారు . ప్రభుత్వం దురుద్దేశం తో రాష్ట్రం లో 400 మండలాలు కరువుతో అల్లాడి పోతున్న విషయము తెలిసి సుమారు 100 మండలాలు మాత్రమే కరువుతో అల్లాడిపోతున్న ట్లు గా ప్రకటించారు .అది ప్రభుత్వము తన చేతకాని తనాన్ని కప్పి పుచ్చుకోవడానికి మాత్రమే అని , రైతులు సంక్షేమాన్ని గాలికి వదిలేసి న ప్రభుత్వాన్ని రాబోవు ఎన్నికలలో బుద్ది చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర సేవాదళ్ ప్రెసిడెంట్ యలమందారెడ్డి ,ఏపీపీసీసీ జెనరల్ సెక్రటరీ రాదా కృష్ణ,, జిల్లా నాయకులు ఎస్ ఎమ్ భాష,సీదా కృష్ణ, నాగేంద్ర, దార్లరాజు,గురజాల నాయకులు వేములు శ్రీను ,నరసింహారావు, జర్నలిస్ట్ లలితకుమారి , బీసీ సెల్ పూర్ణ, చిలకలూరిపేట నాయకులు న్యాయవాది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసన్న , గోవిందు శంకర్ ,అనిల్ మాజీ కౌన్సిలర్ కరీమూన్, భవాని వెంకటేష్, సత్యం ,రవి కిషోర్,ప్రేమ్,భరత్ కాల్విన్,కొండ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నారా చంద్ర బాబు నాయుడు త్వరగా జైలు నుండి విడుదల కావాలని మొక్కుకున్నారు ఆయన విడుదలైన సంద ర్భంగా ఆ మొక్కును తీర్చుకునేందుకుజగ్గయ్యపేట బంగారు కోట్ల దగ్గర్నుంచి వేదాద్రి లక్ష్మీనరసింహ స్వా మి వారి దేవస్థానం వరకు పాదయాత్రగా బయలుదేరి తన మొక్కును చెల్లించుకున్నారుఈ సందర్భంలో పె ద్దలు మాట్లాడుతూ నిజం గెలిచిందని,కడిగిన ము త్యంలా నారా చంద్రబాబునాయుడు బయటకు వ చ్చారని,చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని వారు వెంటనే బయటకు రావాలని గత నెలలో వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో ఒకరోజు నిద్రిం చి స్వామివారిని వేడుకొని ఈరోజు నియోజకవర్గ తె లుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణం వి గ్నేశ్వర స్వామి వారి దేవాలయం నుండి వేదాద్రి ల క్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టటం జరిగినది. ఈ పాదయాత్రను ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం ప్రారంభించగా పెద్ద ఎ త్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అ భిమానులు మహిళలు పాల్గొని నిజం గెలిచింది అం టూ కేరింతల కొడుతూ పాదయాత్రను సాగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు లు దొంతు చిన్న గారు, పట్టణ తెలుగుదేశం పార్టీ అ ధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట మండల తె లుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహా రావు, జిల్లా రాష్ట్రస్థాయిలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చీదిరాల భరత్ రెడ్డిని అభినందించిన మాజీ ఎమ్మె ల్యే తంగిరాల సౌమ్య



నందిగామ నవంబర్5 ప్రజా పాలన ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా చీదిరాల భా రతరెడ్డి నియమితులయ్యారు ఆయన మాజీ ఎమ్మె ల్యే తంగిరాల సౌమ్య కార్యాలయానికి విచ్చేసిన ఆ యనకు సౌ మ్య భారత రెడ్డికి శాలువా కప్పి పూలబో కెను అంద జేసి, శు భాకాంక్షలు తెలియజేసినారుపార్టీ అప్పగిం చిన బాధ్యతను అంకితభావంతో పనిచేసి, పార్టీ అభి వృద్ధికి కృషి చేయాలని సౌమ్య సూచించి నారుఅనంతరం భారత రెడ్డి మాట్లాడుతూ తనపై న మ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ కోసం సౌ మ్య గెలుపు కోసం కృషి చేస్తానని భారత రెడ్డి తెలి యజేశారుఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అ ధికార ప్రతినిధి జ్వాలా ప్రసాద్, జిల్లా కార్యవర్గ కార్య దర్శి కొప్పుల కోటిరెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిదిరాల కృష్ణారెడ్డి, పాల సంఘం అధ్యక్షుడు షేక్ కు ధాన్ సాహెబ్, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కోటేరు శివారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చ ల్లా శ్రీనివాసరావు, గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శి ఆంజనేయులు, మరియు భాషా, హుస్సేన్, పల్లె పోగు రమేష్, బత్తిన శ్రీనివాస్ భాస్కర్ రెడ్డి రమణా రెడ్డి మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ పాల్గొన్నారు

## 26 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి మండ లంలోని మొగులూరు గ్రామంలో మండల పరిషత్ ని ధులు 16లక్షలు ఎం.జీ.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు 10లక్షలు వెరసి మొత్తం రూ.26 లక్షల అంచనా వ్య యంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుఆదివారం శంకుస్థాపన నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని ప్రతి ఒక్క అంతర్గత రహదారిని సిమెంట్ రోడ్డు గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో గ్రామీణ ప్రాంత ప్రజ లకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తు న్నామన్నారు. మొగులూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ లో సిసి రోడ్ల నిర్మాణాలకు రూ.10 లక్షలు, ఎస్టీ కాలనీ లో సిసి రోడ్ల నిర్మాణాలకు రూ.16 లక్షలు కేటాయించి నట్లు తెలిపారు. అనంతరం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయా లని ఆయన అధికారులను ఆదేశించారు. మిగిలిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరించేలా చర్య లు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శీలం వారి పల్లి గ్రామంలో స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలి: సిపిఐ



ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి వీధి పర్యటనలో భాగంగా రెండవ రోజు బద్వేల్ పట్టణంలోని రెండవ వార్డులో సిపిఐ బృందం పరిశీలించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ గారు మాట్లాడుతూ. పట్టణంలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలపై నిన్నటి నుంచి జరుగుతున్న పర్యటనలలో భాగంగా ఈరోజు శీలంవారి పల్లి గ్రామాన్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సిపిఐ బృందం... ఈ గ్రామం ఏర్పడి ఐదు దశాబ్దాల పైబడి అయినప్పటికీ గ్రామానికి అనుకుని ఉన్న స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేకపోవడంతో ప్రజలు శవాల మధ్య జీవనం కొనసాగిస్తున్నారని అదేవిధంగా సచివాలయానికి ముందు బాగాన మురికి నీరు చేరడంతో విపరీతమైన దోమలు విష జ్వరాలు వస్తున్నాయని అభివృద్ధి అంటే ఇదేనా అని సిపిఐ నాయకులు ప్రశ్నించారు మధ్యలో అభివృద్ధి పట్టణానికి కేటాయించిన 130 కోట్ల నిధులలో ఈ గ్రామ ప్రజలు లేరా ఈ వార్డు లేదా అని వారు ప్రశ్నించారు శీలం వారి పల్లె దళితవాడకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా 130 కోట్ల నిధులలో ఖర్చు చేయకపోవడం ఆంతర్యం ఏమిటని వారంటున్నారు.ఈ పర్యటనలో పట్టణ కార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ దళిత హక్కుల పోరాట సమితి నాయకులు మునిరత్నం, రమణ బాలయ్య రమణ సిపిఐపట్టణ కమిటీ సభ్యులు నాగ సుబ్బయ్య సుబ్బారెడ్డి , జానయ్య పాల్గొన్నారు

# మల్టీస్టారర్ గురి పెట్టిన అనిల్..?



టాలీవుడ్ లో వరుస సక్సెస్ లను అందుకుంటున్న అతికొద్దిమంది దర్శకుల్లో అనిల్ రావిపుడి ఒకరు. ముఖ్యంగా చెప్పాలంటే రాజమౌళి తర్వాత ఓటమి ఎరుగని దర్శకుడిగా అనిల్ రావిపుడి సూపర్ క్రేజ్ తెచ్చుకున్నాడు. రీసెంట్ గా బాలకృష్ణ తో భగవంత్ కేసరి సినిమాతో కూడా మరో హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు అనిల్ రావిపుడి. బాలయ్యతో సినిమా అంటే అంచనాలు భారీగా ఏర్పడగా ఆ అంచనాలకు తగినట్టుగా భగవంత్ కేసరి తీసి హిట్ అందుకున్నాడు అనిల్. ఈ హిట్ తో అనిల్ క్రేజ్ మరింత పెరగగా అనిల్ నెక్స్ట్ సినిమా పై డిస్కషన్స్ మొదలయ్యాయి. అనిల్ రావిపుడి నెక్స్ట్ సినిమా ఎవరితో అన్నది ఇంకా డిసైడ్ కాలేదు. అయితే భగవంత్ కేసరి కాంబోనే మళ్లీ రిపీట్ చేస్తాడని టాక్ వినిపిస్తున్నా ఆల్రెడీ బాలకృష్ణ రెండు సినిమాలు కమిట్ అయ్యాడు కాబట్టి అవి పూర్తయ్యాకే ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఇక లేటెస్ట్ గా అనిల్ ఈసారి ఒక మెగా మల్టీస్టారర్ సినిమా చేయాలని చూస్తున్నాడట. ఇప్పటికే దానికి సంబంధించిన కథ పూర్తి చేసినట్టు తెలుస్తుంది. మెగా హీరోలు ఇద్దరు ఈ సినిమాలో నటిస్తారని తెలుస్తుంది. ఆల్రెడీ ఎఫ్2 తో మల్టీస్టారర్ చేసి హిట్ అందుకున్న అనిల్ f3 తో కూడా మెప్పించాడు. ఇప్పుడు మరోసారి మరో మల్టీస్టారర్ సినిమాకు రెడీ అవుతున్నాడని తెలుస్తుంది. ఇంతకీ అనిల్ మల్టీస్టారర్ లో హీరోలు ఎవరు అన్నది డీటైల్స్ తెలియాల్సి ఉంది. అనిల్ రావిపుడి మాత్రం మెగా హీరోలతోనే ఈ మల్టీస్టారర్ చేయాలని అనుకుంటున్నాడట. అనిల్ సినిమా అంటే హిట్ పక్కా అన్న క్రేజ్ వచ్చేసింది. తప్పకుండా అనిల్ ఈ మల్టీస్టారర్ తో కూడా మరో సూపర్ హిట్ కొట్టేస్తాడని ఫిక్స్ అయ్యారు ప్రేక్షకులు. తన రైటింగ్ టాలెంట్ తో ఎంటర్టైనింగ్ సినిమాలతో పాటుగా తను సీరియస్ సినిమాలు కూడా చేయగలనని భగవంత్ కేసరితో ప్రూవ్ చేశాడు అనిల్ రావిపుడి. తప్పకుండా అతను చేయబోయే నెక్స్ట్ సినిమాలు నెక్స్ట్ లెవెల్ లో ఉంటాయని మాత్రం చెప్పొచ్చు. భగవంత్ కేసరి సినిమా టైం లోనే తను ఇక మీదట సినిమాలు తీసే విధానం మారుతుందని చెప్పి సర్ ప్రైజ్ చేశాడు అనిల్. అనిల్ అంత కాన్ఫిడెంట్ గా చెప్పాడు అంటే అతని ప్లానింగ్ ఏ రేంజ్ లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

## శాటిలైట్ పార్ట్ నర్ ను ఫిక్స్ చేసుకున్న "హాయ్ నాన్న"



నాచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రలో, డైరెక్టర్ శౌర్యువ్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న చిత్రం హాయ్ నాన్న. డిసెంబర్ 7, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ కాబోతున్న ఈ సినిమా పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం కి సంబందించిన ప్రచార చిత్రాలు రిలీజై ఇప్పటికే ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం కి సంబందించిన శాటిలైట్ హక్కుల పై తాజాగా ఒక క్లారిటీ వచ్చింది. ఈ చిత్రం తాజాగా శాటిలైట్ పార్ట్ నర్ ను ఫిక్స్ చేసుకుంది. ప్రముఖ టీవీ ఛానల్ అయిన జెమిని టీవీ ఛానల్ ఈ చిత్రం కి సంబందించిన శాటిలైట్ హక్కులను సొంతం చేసుకుంది. బేబీ కియరా, మృణాల్ ఠాకూర్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి హేషం అబ్దుల్ వహాబ్ సంగీతాన్ని అందించారు. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

# కరణ్ కాఫీతో ఎవరికీ ప్రయోజనం లేదన్న కుంద్రా



కరణ్ జోహార్ కాఫీ విత్ కరణ్ షో వల్ల ఎవరికైనా ఏదైనా ఉపయోగం ఉందా? అంటే ఎవరికీ ఎలాంటి ఉపయోగం లేదని భావించేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. మునుముందు ఈ సెలబ్రిటీ రియాలిటీ షో నుంచి దూరంగా ఉండేవారి సంఖ్య పెరుగుతోందనేది ఒక సర్వే. ప్రస్తుతం కాఫీ విత్ కరణ్ సీజన్ 8 ఓటీటీలో రన్ అవుతోంది. ఈ షోకి కరణ్ జోహార్ హోస్టింగ్ చేస్తున్నారు. రియాలిటీ షోల్లో ఇది అత్యంత విజయవంతమైన షోగా ఖ్యాతికెక్కింది. ఇప్పుడు సీజన్ 8పైనా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అయితే ఈ షో వల్ల ప్రయోజనం పొందని సెలబ్రిటీలు మునుముందు కరణ్ ముందరి మంచం(సీట్)పైకి వస్తారా రారా? అనే సందిగ్ధత నెలకొంది. నిజానికి ఇలాంటి షో వల్ల వీక్షకులకు వసందైన విషయాలు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందే కానీ.. రహస్యంగా దాచాల్సిన తమ బెడ్ రూమ్ రహస్యాలు, ఎఫైర్ కహానీలు ఓపెనవ్వాల్సి వస్తోందన్న భయాందోళనలు సెలబ్రిటీల్లో ఉన్నాయి. అందుకే ఇప్పుడు కాఫీ విత్ కరణ్ షోలో పాల్గొనేందుకు చాలా మంది విముఖంగా ఉన్నారన్న చర్చ సాగుతోంది. కొత్త సీజన్ లో దీపికా పదుకొణె - రణ్‌వీర్ సింగ్ జంట ఎపిసోడ్ ఇప్పటికే చాలా అపఖ్యాతిని మూటగట్టుకుంది. కరణ్ జోహార్ షో కాఫీ విత్ కరణ్ 8 లో తమ ఉనికిని కచ్చితంగా పునరాలోచించుకునే అనేక మంది ప్రముఖులు ఉన్నారు. ఇప్పటికే షోను నిషేధించిన రణబీర్ కపూర్, అనుష్క శర్మ వంటి చాలా మంది ప్రముఖులు ఉన్నారు. ఇప్పుడు ఈ జాబితాలో మరొకరు చేరారు. వివాదాస్పద రాజ్ కుంద్రా UT 69తో బాలీవుడ్‌లో నటుడిగా ఆరంగేట్రం చేసేందుకు సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. బిజినెస్ మేన్ టర్న్ డ్ ఆర్టిస్ట్ గా శిల్పాశెట్టి భర్త కుంద్రాజీ రాణించాలని కలలుగంటున్నారు. అయితే అతడు తన సినిమాని ప్రమోట్ చేయడానికి కరణ్ జోహార్ షో కాఫీ విత్ కరణ్ 8కి వెళతారా? అని ప్రశ్నించగా, అతడు నిష్కపటంగా సమాధానం ఇచ్చాడు. కాఫీ విత్ కరణ్ పే కిసీ కా భలా నహీ హువా హై? అని బదులిచ్చారు. దీని అర్థం కాఫీ విత్ కరణ్‌తో ఎవరూ ప్రయోజనం పొందలేదు అని. షోలో కనిపించిన తర్వాత చాలా మంది సెలబ్రిటీలు భారీ ట్రోలింగ్‌ను ఎదుర్కొన్నారు. ఇంతకుముందు, షోలో తమ నిజాయితీని ప్రదర్శించిన షాహిద్ కపూర్ - మీరా రాజ్‌పుత్ ట్రోలింగుకి గురయ్యారు. ఈ సీజన్‌లో మొదటి ఎపిసోడ్ జంట రణవీర్ సింగ్-దీపికా పదుకొనే నిజాయితీ ఒప్పుకోలు ట్రోలింగుకి దారి తీసింది. రణ్‌వీర్‌తో తన సంబంధం గురించి దీపిక బహిరంగంగా కరణ్‌తో మాట్లాడుతూ, నేను కష్టతరమైన సంబంధాల నుండి వచ్చాను కాబట్టి నేను కొంతకాలం ఒంటరిగా ఉండాలనుకున్నాను. నేను ఒక దశలో ఉన్నాను. నేను అటాచ్ అవ్వడం ఇష్టం లేదు,.. కమిట్ అవ్వడం ఇష్టం లేదు. అటుపై అతను (రణవీర్) వచ్చాడు. తనకు తానుగా నాకు ప్రపోజ్ చేసే వరకు నేను కమిట్ అవ్వలేదు అని తెలిపారు. తాము ఒకరితో ఒకరు సంబంధంలో ఉన్నా కానీ, సాంకేతికంగా ఇతర వ్యక్తులను చూడటానికి మాకు అనుమతి ఉందని కూడా దీపిక అనడం ఆక్షేపణకు కారణమైంది. నిజానికి అనుష్క శర్మతో సుదీర్ఘ రిలేషన్ షిప్ తర్వాత రణవీర్ సింగ్ .. రణబీర్ తో సుదీర్ఘ రిలేషన్ షిప్ తర్వాత దీపిక .. లవ్ లో పడ్డారు. వారి గత సంబంధాలపై ఓపెన్ గా మాట్లాడారు.

షాహిద్ కపూర్ - మీరా రాజ్‌పుత్‌లు తమ కాఫీ అపజయం తర్వాత KWKలో ఎలా కనిపించలేదు. ఇకపై రణవీర్ సింగ్ - దీపిక పదుకొనే కూడా కాఫీ విత్ కరణ్ షోలో కనిపించరన్న చర్చ సాగుతోంది. ఇప్పుడు రాజ్ కుంద్రా కూడా కాఫీ విత్ కరణ్ షోలో పాల్గొనడం వల్ల ప్రయోజనం ఏం ఉంటుందని ప్రశ్నించారు. అంటే కుంద్రా-శిల్పాశెట్టి జంట ఇకపై ఈ షోలో కనిపించరని అర్థం. ఇలా జంటలంతా దూరమైతే కరణ్ షో సక్సెసయ్యేదెలా? అన్న సందేహాలు ముసురుకున్నాయి.

# సందీప్ వంగకి టార్గెట్ పెట్టిన ప్రభాస్..!



సలార్ 1 తో త్వరలో రాబోతున్న ప్రభాస్ ఆ సినిమాతో పాటుగా ఓ పక్క నాగ్ అశ్విన్ తో చేస్తున్న కల్కి సినిమాను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మారుతితో చేస్తున్న సినిమాను కూడా పూర్తి చేయాలని ప్రభాస్ చూస్తున్నాడు. కల్కి ప్రభాస్ పార్ట్ పూర్తి కాగా గ్రాఫిక్స్ కోసం ఎక్కువ టైం తీసుకుంటున్నారని తెలుస్తుంది. అయితే ఈ సినిమాల తర్వాత సందీప్ రెడ్డితో ప్రభాస్ స్పిరిట్ సినిమా అనౌన్స్ చేశాడు. సందీప్ యానిమల్ డిసెంబర్ 1న రిలీజ్ అవుతుండగా ఆ సినిమా రిలీజ్ అవ్వగానే ప్రభాస్ సినిమా మీద సందీప్ వర్క్ చేయనున్నాడు. ప్రభాస్ కూడా సందీప్ సినిమాకు డేట్స్ అడ్జెస్ట్ చేస్తున్నట్టు తెలుస్తుంది. తెలుస్తున్న సమాచారం మేరకు ప్రభాస్ సందీప్ వంగ ఇద్దరు కలిసి 2024 మార్చి నెలలో తన సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్తారని టాక్. స్పిరిట్ అంటూ ఒక క్రేజీ సినిమా చేయబోతున్నాడు సందీప్ వంగ. ఆడియన్స్ కి నెక్స్ట్ లెవెల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించేందుకు సందీప్ వంగ కృషి చేస్తున్నాడు. ఆల్రెడీ రణ్ బీర్ కపూర్ తో చేస్తున్న యానిమల్ ప్రచార చిత్రాలతోనే బాబోయ్ అనిపిస్తున్నాడు. సినిమా కూడా కచ్చితంగా అంచనాలకు మించే ఉంటుందని అనిపిస్తుంది. సందీప్ ప్రభాస్ ఈ కాంబో సినిమా పాన్ ఇండియా వైడ్ గా ప్రభంజనాలు సృష్టిస్తుందని చెప్పొచ్చు. తన మార్క్ స్టోరీ టెల్లింగ్ తో మెప్పిస్తున్న సందీప్ ప్రభాస్ లాంటి స్టార్ హీరోతో చేస్తున్న స్పిరిట్ ని కూడా అదే రేంజ్ లో తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు.

2024 లో మార్చి లో మొదలు పెడితే ఇయర్ ఎండింగ్ కల్లా మాక్సిమం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. 2025 సమ్మర్ లో కానీ చివర్లో కానీ స్పిరిట్ రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది. స్పిరిట్ తర్వాత సందీప్ వంగ అల్లు అర్జున్ తో సినిమా లైన్ లో పెట్టాడు. ప్రభాస్ తర్వాత అల్లు అర్జున్ సందీప్ లైనప్ మాత్రం మైండ్ బ్లాక్ అయ్యేలా చేస్తుంది. ప్రభాస్ కూడా సందీప్ సినిమా కోసం సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నాడు. యానిమల్ హిట్ పడితే మాత్రం స్పిరిట్ సినిమాకు వరల్డ్ వైడ్ గా భారీ డిమాండ్ ఏర్పడుతుంది. అయితే అంచనాలు ఎన్ని ఉన్నా సందీప్ వాటిని అందుకుంటాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని సినీ ప్రియులు చెప్పుకుంటున్నారు.

## బుక్ మై షో లో "పొలిమేర 2" సాలిడ్ జంప్.!




ఈ వారం థియేటర్స్ లో రిలీజ్ అయ్యిన లేటెస్ట్ చిత్రాల్లో సత్యం రాజేష్ హీరోగా దర్శకుడు అనిల్ విశ్వనాథ్ కాంబినేషన్ లో వచ్చిన ఓ సాలిడ్ థ్రిల్లర్ చిత్రం "మా ఊరి పొలిమేర 2" కూడా ఒకటి. మరి ఓటిటిలో భారీ హిట్ అయ్యిన మొదటి చిత్రం కి కొనసాగింపుగా వచ్చిన ఈ సినిమా థియేట్రికల్ గా ఇప్పుడు అంతకు మించిన సక్సెస్ అందుకుంది అని చెప్పాలి. మరి మొదటి రోజే సాలిడ్ రెస్పాన్స్ ని అందుకున్న ఈ చిత్రం అదే రోజున వచ్చిన ఇతర చిత్రాలతో పోలిస్తే తెలుగు స్టేట్స్ లో బెటర్ గా ఫెర్ఫామ్ చేయగా ఇక రెండో రోజు అయితే బుక్ మై షో లో ఈ చిత్రం మాసివ్ బుకింగ్స్ తో అదిరే జంప్ ని తీసుకుందో. డే 2 కి ఏకంగా 66 వేలకి పైగా టికెట్స్ ఒక్క బుక్ మై షో నుంచే బుక్ అయ్యాయి. దీనితో డే బై డే పొలిమేర 2 కి ఆదరణ మరింత పెరుగుతుంది అని చెప్పాలి. ఇప్పటికే చూసిన అంతా కూడా సినిమా బాగుంది అనడంతో పాజిటివ్ మౌత్ టాక్ బాగా స్ప్రెడ్ అయ్యింది. దీనితో ఈ చిత్రం మరింత స్థాయిలో రాణిస్తుంది.

## రవితేజ "ఈగల్" టీజర్ కి డేట్ టైం ఫిక్స్.!




మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం "టైగర్ నాగేశ్వరరావు" తో తన కెరీర్ లో మరో మంచి హిట్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ చిత్రం రిలీజ్ తర్వాత మళ్ళీ కొన్ని నెలల గ్యాప్ లోనే రవితేజ నుంచి మరో భారీ చిత్రం రాబోతుంది. ఆ చిత్రమే "ఈగల్". యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్న ఈ చిత్రం కూడా భారీ యాక్షన్ ఎలిమెంట్స్ తో తెరకెక్కిస్తుండగా మేకర్స్ నిన్ననే టీజర్ రిలీజ్ పై అప్డేట్ ఇస్తున్నట్టుగా తెలిపారు. మరి ఇప్పుడు అయితే దాని తాలూకా డేట్ అండ్ టైం ని అయితే రివీల్ చేసేసారు. వీటితో ఈ చిత్రం టీజర్ ని ఈ నవంబర్ 6న ఉదయం 10 గంటల 44 నిమిషాలకి అయితే రివీల్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ సాలిడ్ టీజర్ కట్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చితంలో అనుపమ హీరోయిన్ గా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మిస్తున్నారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, S ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.